www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 008 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com బుధవారం 22 - 04 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



గంజాయి కొనడానికి డబ్బుల్లేక...
హైదరాబాదులో ఇంటిపైనే గంజాయి పెంచుతున్న టెక్కీ!

## ఏపీలో 225, తెలంగాణలో 153, అసెంబ్లీ సీట్లపై తాజా కదలిక

- ఏపీ, తెలంగాణలో ప్రత్యేక నియోజకవర్గాల పునర్విభజనపై ఈసీ పరిశీలన
- ఆర్టికల్ 170 సవరణ అవసరమని గతంలో స్పష్టం చేసిన సుప్రీం కోర్టు
- జాతీయ డీలిమిటేషన్ బిల్లు రాకపోతేనే ప్రత్యేక పునర్విభజనకు అవకాశం
- 2026 జనాభా లెక్కల తర్వాతే పెంపు ఉంటుందని గతంలో కేంద్రం వెల్లడి


2 లో

## అధికారులకు సివిల్ సర్వీసెస్ డే శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు



- జాతీయ సివిల్ సర్వీసెస్ డే
- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం
- సమర్థవంతమైన, పారదర్శక, పౌర కేంద్రీకృత పాలన అందించాలని పిలుపు
- విధానాలు క్షేత్రస్థాయిలో చివరి వ్యక్తి వరకు చేరాలని స్పష్టీకరణ
- ప్రజలకు ప్రయోజనం చేకూరినప్పుడే పరిపాలన బలోపేతం అవుతుందని వ్యాఖ్య

**అమరావతి :**
జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సివిల్ సర్వెంట్లకు శుభాకాంక్షలు తెలిపారు. సమర్థవంతమైన, పారదర్శక, పౌర కేంద్రీకృత పాలనను అందించడంలో వారి బాధ్యతను గుర్తుచేస్తుందని ఆయన అన్నారు. - మిగతా 2 లో


2 లో

## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న జగన్
- గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం వెనుకబాటులో ఉందని వెల్లడి
- అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శ

# సింగపూర్‌లో మంత్రుల పర్యటన

- ఏడు రోజుల కీలక పర్యటనకు గాను సింగపూర్ చేరుకున్న ఏపీ మంత్రుల బృందం
- ఈ నెల 27 వరకు కొనసాగనున్న మంత్రుల సింగపూర్ పర్యటన
- పలు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రులు
- సింగపూర్ పాలనా నమూనాను అధ్యయనం చేయనున్న మంత్రుల బృందం
- ఆధునిక పరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధ్యయనం
- ఆధునిక పరిపాలనా విధానాలు, పట్టణ అభివృద్ధి నమూనాలు, సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ
- రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని ఆశాభావం



**అమరావతి :**
ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి చెందిన ఏడుగురు మంత్రుల బృందం ఈ ఉదయం సింగపూర్ చేరుకుంది. రాష్ట్రంలో ఆధునిక పరిపాలన, ఉత్తమ పాలనా పద్ధతులను ప్రవేశపెట్టడమే లక్ష్యంగా ఈ నెల 27వ తేదీ వరకు, అంటే మొత్తం ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. మంత్రుల బృందం ఈ ఉదయం సింగపూర్ చేరుకోగానే, అక్కడి తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, అనగాని సత్యప్రసాద్, - మిగతా 2 లో

## కేరళలో బాణసంచా పరిశ్రమలో పేలుడు



- 13 మంది మృతి
- త్రిస్సూర్ పూరం వేడుకల్లో భారీ పేలుడు
- ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం
- అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం, సహాయక చర్యలు ముమ్మరం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధికారులు

**కేరళ :**
కేరళలోని ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం వేడుకల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో సోమవారం జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ ఉత్సవాల్లో - మిగతా 2 లో

## తమిళనాడు ఎన్నికల వేళ
# ధన ప్రవాహం

- రూ.1200 కోట్లకు పైగా సొమ్ము సీజ్
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ భారీగా నగదు, బంగారం సీజ్
- అత్యంత సమస్యాత్మకంగా 105 నియోజకవర్గాలు
- వృద్ధులు, దివ్యాంగుల కోసం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం
- తిరువళ్లూరు, చెన్నై జిల్లాల్లో అత్యధికంగా సొమ్ము పట్టివేత



**చెన్నై :**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఇంకా కొన్ని రోజులే సమయం ఉండటంతో ఎన్నికల అధికారులు తనిఖీలను తీవ్రతరం చేశారు. ఏప్రిల్ 23న జరగనున్న పోలింగ్‌కు ముందు - మిగతా 2 లో


2 లో

హైదరాబాద్‌లో ప్రాణాలు తీసిన
## రీల్స్ వ్యామోహం

- రీల్స్ చేస్తూ కిందపడిన 14 ఏళ్ల బాలుడు
- రెయిలింగ్‌పై ఫీట్స్ చేస్తుండగా కిందపడిన బాలుడు
- నాచారం, మల్లాపూర్ గాంధీ బొమ్మ సమీపంలో విషాదం

## తెలంగాణలో యువత అంతా ఏమైంది?



- 75 ఏళ్ల వ్యక్తి నవ యువకుడా? కేసీఆర్ సభపై కవిత సెటైర్లు
- ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న కల్వకుంట్ల కవిత
- యూత్ రాజకీయాల్లోకి రావాలంటూ జాగృతి అధ్యక్షురాలు పిలుపు
- ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటన

**హైదరాబాద్ :**
తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా నిలిచేందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రస్థానానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా కొత్త రాజకీయ పార్టీని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు - మిగతా 2 లో

## ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బండి సంజయ్


2 లో

- నరేంద్ర మోదీపై ఖర్గే 'ఉగ్రవాది' వ్యాఖ్య తీవ్రంగా స్పందించిన బండి సంజయ్
- ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ దేశాన్ని రక్తమోడేలా చేసిందని ఆగ్రహం
- మోదీ హయాంలో ఉగ్రవాదుల పట్ల సానుకూల విధానం అంతమైందన్న బండి సంజయ్
- మన సైన్యాన్ని ఆధారాలు అడిగిన పార్టీ కాంగ్రెస్ అని ఆగ్రహం

# ఆ విషయంలో చొరవ తీసుకోండి

- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ మంత్రి పొన్నం లేఖ
- రాష్ట్ర విభజనపై కూటమి నేతల వ్యాఖ్యలు సముచితంగా లేవన్న పొన్నం
- విభజనపై ఎంపీ తేజస్వీ యాదవ్ వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలని కోరిన పొన్నం ప్రభాకర్
- ఇలాంటి వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య విద్వేషాలను రగిలించే ప్రమాదం ఉందని హెచ్చరిక
- రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగడం అవసరమని వ్యాఖ్య



**హైదరాబాద్ :**
ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్రాల విభజన అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ అంశానికి సంబంధించి తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏపీ సీఎం చంద్రబాబుకి లేఖ రాశారు. రాష్ట్ర విభజనపై ఇటీవల కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా ఉన్నాయని లేఖలో పొన్నం ఆందోళన వ్యక్తం చేశారు. విభజనను తప్పుబడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు చేస్తున్న ప్రకటనలు సముచితంగా లేవని - మిగతా 2 లో

# సంపాదకీయం

## బతకడమెలాగో

బసవేశ్వరుడి మనస్సు, బుద్ధి ఈ విశ్వమంత విశాలమైనవి. సకల ప్రాణులతో చివరికి చెట్టు చేమ, కొండలు, కోనలు, రాళ్ళు రప్పలతో.. అన్నిటితో మమేకమయ్యాడు. రాగద్వేషాలకు, ఈర్ష్య అసూయలకు, మమకారాలకు, ద్వంద్వాలకు అతీతంగా బతికాడు. అమృతోపమానమైన జీవితం ఆయనది. ఎవరికీ భయపడలేదు, తలవంచలేదు. ఎవరినీ ద్వేషించలేదు, అసహ్యించుకోలేదు. బసవన్న అసహ్యించుకున్నదల్లా అజ్ఞానాన్ని, అహంకారాన్ని, దురభిమానాన్ని, మూఢనమ్మకాల్ని, కులాల పేరిట సాగే కుమ్ములాటల్ని, మతాల పేరిట జరిగే మారణ కాండల్ని, మనుషుల్లోని హెచ్చుతగ్గుల్ని, మహిళల్ని చిన్నచూపు చూసే నేలబారుతనాన్ని.బసవేశ్వరుడు 12వ శతాబ్దికి చెందినవాడు. అప్పటి పరిస్థితులే ఇప్పుడూ ఉన్నాయి. అవేమీ మెరుగుకాలేదు. మనుషుల మధ్య అంతరాలు, అగాధాలు అలాగే ఉన్నాయి. కులాలు, మతాలు, కుత్సితాలు, కుమ్ములాటలు, మానభంగాలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు పెరిగాయేగానీ తగ్గలేదు. కులమతాల సరిహద్దులులేని నవసమాజాన్ని నిర్మించాలని, మనుషుల మధ్య మనుషులే సృష్టించిన అంతరాలను కూలదోయాలని, సంకుచితత్వాలు లేకుండా విశాల ప్రాతిపదికన న్యాయం, ధర్మం, సమానత్వం, మానవత్వం ఈ నాలుగూ నాలుగు స్తంభాలుగా ఒక విశ్వమానవ కుటుంబాన్ని నిర్మించాలనుకున్నాడు. అందుకోసం ఆయన తన జీవితాన్ని ధారపోశాడు.బసవేశ్వరుణ్ణి తలిస్తే చాలు ఒక బుద్ధుడు, ఒక జీసస్, ఒక మహాత్మాగాంధీ కళ్ల ముందు మెదులుతారు. మనం ఎందుకు పుట్టాం? ఈ ప్రశ్న చాలాసార్లు వేశాడాయన. ఎదుటివాడికి సాయం చేసేందుకు పుట్టాం. ఎవరా ఎదుటి వాళ్ళు? 'పతితులు, భ్రష్టులు, దగాపడిన తమ్ముళ్ళు, స్నేహం కోసం చేతులు చాచి ఆ చేతుల్నే కాల్చుకున్నవాళ్ళు, పడ్డవాళ్ళు, లోబడ్డవాళ్ళు, చెడ్డవాళ్ళు.. ఇలా చాలామంది ఉన్నారు. వాళ్ళకు సాయం చెయ్యాలిట. మనల్ని మనం ఉన్నతులుగానూ భావించకూడదు, న్యూనతా పరుచుకోకూడదు. ఎదుటివాడిలోని ఔన్నత్యాన్ని, వాడి కష్టాన్నీ చూడగలగాలి. అదీ జీవిత పరమార్థం.సర్వజీవుల పట్ల అనుకంపన, ప్రేమ కావాలన్నాడు. సోమరితనాన్ని నిరసించాడు. శ్రామికుల్ని చిన్న చూపు చూడడం, కాయకష్టం చేసుకుని బతికేవారిని గౌరవంగా చూడకపోవడం.. శతాబ్దాలుగా జరుగుతోంది. దీన్ని బసవన్న నిరసించాడు. పనే దైవం అని, శ్రమకు గౌరవం, హుందాతనం ఉండాలని భావించి వాటికి చిరప్రతిష్ఠను చేకూర్చాడు. ఎవరూ శ్రమ ఫలాన్ని దోచుకోడానికి వీల్లేదు. నువ్వూ, నీ కుటుంబం కడుపారా తినగా మిగిలినది సమాజ సేవకు వెచ్చించాలి. భాగవతం కూడా ఇదే చెబుతోంది. శివుణ్ణి సదా స్మరిస్తూ.. గురువుకు దేహాన్ని, లింగానికి మనస్సును, జంగమానికి ధనాన్ని వెచ్చించే దాసోహ భక్తే నిజమైన భక్తి అని బసవన్న నమ్మాడు. ప్రేమతో, భక్తిపూర్వకంగా చెయ్యని ఏ పనినీ భగవంతుడు తనదిగా భావించడని తెలిపాడు.బసవన్న భావుకుడు. ఆయన కవిగా పుట్టలేదు. కవిత్వమే అతన్ని వరించింది. అలతి అలతి పదాలతో అనంతమైన జీవన సత్యాలను, విలువలను సందర్భోచితంగా చెప్పి అందరినీ మెప్పించినవాడు. కవిత్వ రహస్యం, జనం నాడి తెలిసినవాడు. అక్షరశిల్పి ఆయన. 'పలికితే ముత్యాల హారంలా ఉండాలి' అని మాట గురించి చెబుతాడు ఒకచోట. కన్నడ సాహిత్యంలో అసంఖ్యాకంగా వచనకారులున్నారు. వారిలో బసవన్నది అగ్రస్థానం. ప్రపంచంలో జరిగే ఉద్యమాలన్నీ త్రిగుణాలలో ఏదో ఒకదానిని ఆశ్రయించి ఉంటాయి. రజో, తమోగుణంతో చేసే ఉద్యమాలు హింసను ప్రేరేపిస్తాయి. సాత్విక ఉద్యమాలు అభ్యుదయాన్ని కాంక్షిస్తాయి అంటాడు బసవన్న.ఇక్కడ చెల్లితే ఎక్కడైనా చెల్లుతారు. ఇక్కడ చెల్లకపోతే ఎక్కడా చెల్లరు. లోకంలో చెల్లాలంటే ఎవరికైనా రుజువర్తనం కావాలి. శీలవర్తనం కావాలి. శీలం సకల శ్రేయోమూలం. మనం ఇక్కడ చేసే పనులతో రేపెప్పుడో స్వర్గం వస్తుందనుకుంటాం. కానీ ఇప్పుడు ఇక్కడ చేస్తున్న పనులతో ప్రతిరోజునూ స్వర్గతుల్యం చేసుకోమంటాడు బసవన్న.'స్వామీ! నీ కోసం డబ్బున్నవాళ్ళు చాలా మంది భక్తితో గుళ్ళు, గోపురాలు కడుతున్నారు. పేదవాణ్ణి నేనేం కడతాను? నా శరీరాన్నే నీకు అర్పణ చేస్తున్నాను. నేను కట్టబోయే గుడికి నా కాళ్ళు స్తంభాలు. నా శరీరమే దేవాలయం. నా శిరస్సు బంగారు గోపురం. పరమేశ్వరా! నేను చెప్పే ఈ మాట విను.. ఇటుకలతోనూ సిమెంటుతోనూ కట్టే గుడి ఏనాటికైనా శిథిలమవుతుంది. కానీ, నిన్నే మోస్తూ నిరంతరం కదిలే ఈ ఆలయానికి నీ ఆజ్ఞ లేకుండా పాడవడం తెలీదు' అంటాడు బసవన్న.బసవన్న మతపరంగా సాధించదలచింది ఏకేశ్వరోపాసన. సమాజపరంగా ప్రయత్నించింది సర్వమానవ సమానత్వం. బసవన్న ఏం చెప్పినా భక్తే దానికి పునాది. విప్రుని మొదలు అంత్యజుని వరకూ అందరూ ఒకటే అని చెబుతూ స్థలం ఒక్కటే శివాలయానికీ మాలవాడికీ! జలం ఒక్కటే శౌచానికీ, ఆచమనానికీ!! అంటాడు. భేద సంస్కృతిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చాడు బసవన్న.

## ఏపీలో 225, తెలంగాణలో 153.. అసెంబ్లీ సీట్లపై తాజా కదలిక

**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రత్యేకంగా ఈ రెండు రాష్ట్రాల్లోనే సీట్లు పెంచే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో విభజన హామీ అయిన సీట్ల పెంపుపై తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ప్రకారం, ఏపీలో అసెంబ్లీ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. అయితే, 2026 తర్వాత జరిగే తొలి జనాభా గణన అనంతరమే దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం గతంలోనే స్పష్టం చేసింది. దీనికితోడు, రాజ్యాంగంలోని



ఆర్టికల్ 170కి అనుగుణంగా విభజన చట్టంలోని సెక్షన్ 26ను సవరించకుండా సీట్ల పెంపు సాధ్యం కాదని సుప్రీం కోర్టు కూడా గతంలో ఓ తీర్పులో పేర్కొంది. ఈ రాజ్యాంగపరమైన చిక్కుముడి వల్లే ఇన్నాళ్లు ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు.ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ కోసం కేంద్రం ఓ కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆరు నెలల్లో ఈ బిల్లును పార్లమెంటు ముందుకు తెస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఒకవేళ ఆ జాతీయ బిల్లు రావడం ఆలస్యమైతే, ఏపీ పునర్విభజన చట్టం ప్రకారమే తెలుగు రాష్ట్రాల్లో సీట్లు పెంచేందుకు ఉన్న అవకాశాలను ఈసీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## అధికారులకు సివిల్ సర్వీసెస్ డే శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**మొదటిపేజీ తరువాయి -** క్షేత్రస్థాయిలో ప్రతి పౌరుడికి అభివృద్ధి ఫలాలు చేరినప్పుడే పాలనకు సార్థకత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు."సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా దేశంలోని సివిల్ సర్వెంట్లందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. పరిపాలనను సమర్థవంతంగా, పారదర్శకంగా, పౌర కేంద్రంగా నడిపించడంలో మీరు మోస్తున్న గొప్ప బాధ్యతను ఈ రోజు మనందరికీ గుర్తుచేస్తుంది.ఈ సంవత్సరం మనం ఎంచుకున్న థీమ్, "వికసిత్ భారత్: పౌర కేంద్రక పాలన, అట్టడుగు స్థాయి వరకు అభివృద్ధి". ఇది మన ముందున్న ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం విధానాలకే పరిమితం కాకూడదు. అది ప్రతి ఇంటికి, ప్రతి పౌరుడికి సకాలంలో, సమర్థవంతంగా చేరినప్పుడే దానికి సార్థకత చేకూరుతుంది. క్షేత్రస్థాయిలో ప్రజలకు మేలు చేసే స్థిరమైన ఫలితాలపైనే మన పరిపాలనా వ్యవస్థ యొక్క నిజమైన బలం ఆధారపడి ఉంటుంది.ఈ బృహత్తర ప్రయత్నంలో సివిల్ సర్వెంట్లుగా మీ పాత్ర అత్యంత కీలకమైనది. ప్రభుత్వ విధానాలను ఆచరణలోకి తీసుకురావడంలో, పాలనా వ్యవస్థలను మెరుగుపరచడంలో, జవాబుదారీతనాన్ని నిలబెట్టడంలో మీరు చేస్తున్న కృషి అమూల్యమైనది. మీ క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం దేశ పురోగతికి అర్థవంతమైన సేవలందిస్తూనే ఉన్నాయి. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## కేరళలో బాణసంచా పరిశ్రమలో పేలుడు



**మొదటిపేజీ తరువాయి -** ఒకటైన త్రిస్సూర్ పూరం కోసం బాణసంచా సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు ధాటికి భారీగా మంటలు ఎగసిపడి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ప్రతి ఏటా మలయాళ నెల 'మాడం'లో పూరం నక్షత్రం రోజున త్రిస్సూర్‌లోని వడక్కునాథన్ ఆలయంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆసియాలోనే అతిపెద్ద పండుగల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకకు పది లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాల్లో బాణసంచా ప్రదర్శన చాలా ప్రత్యేకం. దీనికోసం సిద్ధం చేస్తున్న షెడ్‌లోనే ప్రమాదం సంభవించింది.ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పిస్తామని ఆయన అన్నారు. పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో 13 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. బాణసంచా నిల్వ, నిర్వహణలో భద్రతా లోపాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ విషాద ఘటనతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ ఉత్సవాలపై విషాద ఛాయలు అలుముకున్నాయి.

## తమిళనాడు ఎన్నికల వేళ ధన ప్రవాహం

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్రవ్యాప్తంగా భారీగా నగదు, బంగారం, మద్యం, మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు పట్టుబడిన సొమ్ము, వస్తువుల మొత్తం విలువ రూ.1200 కోట్లు దాటిందని అధికారులు తెలిపారు.ఎన్నికల పర్యవేక్షణ బృందాలు నేరుగా రూ.500 కోట్లకు పైగా విలువైన నగదు, వస్తువులను సీజ్ చేయగా, ఆదాయపు పన్ను శాఖ వంటి ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు జరిపిన సోదాల్లో మిగతా మొత్తం పట్టుబడింది. నగదుతో పాటు, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన భారీ మొత్తంలో మద్యం, నిషేధిత పదార్థాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కూపన్లు, ఇతర ఉచితాలను పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి సుమారు 100 కేసులు నమోదు చేశారు. జిల్లాల వారీగా చూస్తే, తిరువళ్లూరులో అత్యధికంగా సొమ్ము పట్టుబడగా, ఆ తర్వాత చెన్నై నిలిచింది.మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా 95 శాతానికి పైగా ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందని అధికారులు వెల్లడించారు. మొత్తం 234 నియోజకవర్గాల్లో 105 నియోజకవర్గాలను ఎన్నికల వ్యయం పరంగా సున్నితమైనవిగా గుర్తించారు. అలాగే, 5,938 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి, అక్కడ అదనపు భద్రతను ఏర్పాటు చేశారు. ఇప్పటికే 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల సహా రెండు లక్షల మందికి పైగా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు



తీసుకుంటున్నామని, కేంద్ర సాయుధ బలగాలను కూడా మోహరించామని అధికారులు పునరుద్ఘాటించారు.

## ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బండి సంజయ్



**మొదటిపేజీ తరువాయి -** ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఉద్దేశించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన 'ఉగ్రవాది' వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదుల కోసం కన్నీరు కార్చి మన సైన్యం ధైర్యాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి భాష అలవాటైందని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దశాబ్దాల పాటు ఉగ్రవాదంతో దేశం రక్తమోడేలా కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు.నరేంద్ర మోదీ హయాంలో ఉగ్రవాదుల పట్ల సానుకూల విధానం అంతమైందని, దీంతో కాంగ్రెస్ పార్టీ నిరాశలో ఉందని విమర్శించారు. 2016లో సర్జికల్ స్ట్రైక్స్, 2019లో బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ వంటి సందర్భాలలో కాంగ్రెస్ పదేపదే శత్రువుల కథనాలను ప్రచారం చేసిందని మండిపడ్డారు. మన సైన్యాన్ని ఆధారాలు అడిగిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు.బీజేపీ సేవా రాజకీయాలను నమ్ముతుందని, దుర్భాషలను లేదా నిరాశను కాదని బండి సంజయ్ అన్నారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీని టెర్రరిస్ట్ అని పేర్కొనడం సరికాదని, ఈ తీరు ఓటమిని అంగీకరించలేని నైరాశ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ దాడికి మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్య ఆత్మదాడికి పాల్పడుతోందని అన్నారు.

## తెలంగాణలో యువత అంతా ఏమైంది?

**మొదటిపేజీ తరువాయి -** ఆమె అధికారికంగా ప్రకటించారు. తన కొత్త పార్టీలో యువతకు, తెలంగాణ ఉద్యమకారులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై, ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.జగిత్యాలలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ సభలో సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. ఈ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 75 ఏళ్ల కురువృద్ధుడిని పార్టీలో చేర్చుకుని, ఆయనకు 25 ఏళ్లు తగ్గిపోయాయని, నవ యువకుడిగా అద్భుతాలు చేస్తారని కేసీఆర్ పొగడటం హాస్యాస్పదమన్నారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువకులు ఏమవ్వాలని ఆమె ప్రశ్నించారు. యువత ఆకాంక్షలను గుర్తించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పచ్చి తెలంగాణ వ్యతిరేకి అయిన జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకుని, తెలంగాణ పునర్నిర్మాణం



గురించి మాట్లాడటం దారుణమన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఉట్టి కథలు చెబుతుంటే, అధికార కాంగ్రెస్ పార్టీ పిట్ట కథలు చెబుతోందని, కానీ ఏ ఒక్కరూ ప్రజల కష్టాల గురించి మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలు తప్పు చేశారని కేసీఆర్ అనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి వారిని తప్పుబట్టడం సరికాదన్నారు. బీఆర్ఎస్ సభలో బీజేపీని పల్లెత్తు మాట అనలేదని, మహిళా రిజర్వేషన్ల ఊసే ఎత్తలేదని ఆమె మండిపడ్డారు. రాజకీయ పునరేకీకరణ పేరుతో ఆ పార్టీ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోందని దుయ్యబట్టారు.కొత్త పార్టీ ప్రకటన నేపథ్యంలో నగరవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటు విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు సహకరించాలని, అడ్డంకులు సృష్టించవద్దని కవిత కోరారు. ప్రజాస్వామ్యంలో కొత్త శక్తులు ఎదిగేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో తమ సమస్యల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెకు కవిత తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ప్రజల గొంతుకగా నిలిచేందుకే తాను నూతన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

## ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో ఒకటిగా మంచిర్యాల

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే, మంచిర్యాల ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో ఒకటిగా నిలిచింది. అమెరికాకు చెందిన ప్రముఖ వాతావరణ సంస్థ 'ఎల్డోరాడో వెదర్' తాజాగా రూపొందించిన ప్రపంచంలోని 100 అత్యంత వేడి నగరాల జాబితాలో మంచిర్యాల 14వ స్థానంలో నిలవడం గమనార్హం.సోమవారం (ఏప్రిల్ 20) మంచిర్యాలలో 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎల్డోరాడో వెదర్ జాబితాలో మహారాష్ట్రలోని అకోలా 45 డిగ్రీలతో అగ్రస్థానంలో ఉంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను పరిశీలిస్తే.. కొత్తగూడెం, గద్వాలలో 43.3, నిర్మల్, నిజామాబాద్‌లలో 43.0 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతంలో ఎండలు ఇంత తీవ్రంగా ఉండటానికి భౌగోళిక కారణాలతో పాటు అటవీ విస్తీర్ణం తగ్గడమే ప్రధాన కారణమని వాతావరణ శాఖ (ఐఎండీ) శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. మహారాష్ట్రలోని విదర్భ సరిహద్దులో ఉండటం వల్ల, మధ్య భారతం నుంచి వీచే పొడి, వేడి గాలులు ఇక్కడ ఉష్ణోగ్రతలను అమాంతం పెంచుతున్నాయి. దీనికి తోడు 2021లో 18,561 చదరపు కిలోమీటర్లుగా ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం, 2023 నాటికి 18,456 చదరపు కిలోమీటర్లకు తగ్గింది. ప్రధానంగా ఆదిలాబాద్, కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో పచ్చదనం తగ్గడం వల్లే సహజసిద్ధమైన చల్లదనం లోపించి హీట్ వేవ్స్ తీవ్రత పెరుగుతోందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.మరోవైపు రాజధాని హైదరాబాద్‌లోని పట్టణ ప్రాంతాలు కూడా గ్లోబల్ హీట్ లిస్టులో చేరుతున్నాయి. మూసీ నది పరీవాహక ప్రాంతం కావడం, వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, భూగర్భ జలాలు పడిపోవడం వల్ల ఇక్కడ వేడి ఎక్కువగా ట్రాప్ అవుతోంది. నగరంలోని న్యూ నాగోల్ ప్రాంతంలో 41.7 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా, ముషీరాబాద్‌లో 41.6, అంబర్‌పేటలో 41.4, మల్కాజిగిరి, ఎల్బీనగర్ ప్రాంతాల్లో 41.3, మెహదీపట్నంలో 41.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా పగటిపూట ఎండలు దంచికొడుతున్నా.. రానున్న 24 గంటల్లో కొన్ని చోట్ల ఊరట లభించే అవకాశం ఉంది.

## సింగపూర్‌లో మంత్రుల పర్యటన

**మొదటిపేజీ తరువాయి -** బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్ ఈ బృందంలో ఉన్నారు.వరల్డ్ బ్యాంక్, సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటైన 'సింగపూర్-ఏపీ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ క్లాస్' ఒప్పందంలో భాగంగా మంత్రులు పలు శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముఖ్యంగా 'నేషన్ ఫస్ట్' వంటి నాయకత్వ సూత్రాలు, రాజకీయ జవాబుదారీతనం, పారదర్శక పాలనపై నిర్వహించే 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్' (ఎంఓటీ) సెషన్లలో మంత్రులు కీలక విషయాలను తెలుసుకోనున్నారు.మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ ప్రణాళిక, ప్రజా సేవల నిర్వహణలో సింగపూర్ అనుసరిస్తున్న విజయవంతమైన విధానాలను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. సింగపూర్ పాలనా నమూనాను అధ్యయనం చేసి, వాటిని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్వయించుకోవడం ద్వారా రాష్ట్ర పరిపాలనలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్ర కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

**మొదటిపేజీ తరువాయి -** టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. చారిత్రకంగా ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేదని, కానీ గత రెండేళ్ల టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆమోదించిన లేబర్ బడ్జెట్, పథకం కింద పనిచేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని కొలమానాల్లోనూ పనితీరు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు.ఈ ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోందని జగన్ తెలిపారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. "టీడీపీ కూటమి ప్రభుత్వం అవినీతి, సంపదపై ఉన్న యావతోనే నిమగ్నమై ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే సమయం వారికి లేదు" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మార్చుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో ప్రాణాలు తీసిన రీల్స్ వ్యామోహం

**మొదటిపేజీ తరువాయి -** సోషల్ మీడియా రీల్స్ వ్యామోహం ఒక బాలుడి ప్రాణాలు తీసింది. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలలో రీల్స్ ద్వారా గుర్తింపు తెచ్చుకోవాలని భావించిన 14 ఏళ్ల బాలుడు మిథున్ ప్రమాదకర స్టంట్స్‌కు ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయాడు.హైదరాబాద్, నాచారంలోని మల్లాపూర్ గాంధీ బొమ్మ సమీపంలోని బస్తీలో ఉంటున్న మిథున్ తన ఇంటి వద్ద బాల్కనీ రెయిలింగ్‌పై ఫీట్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిథున్ మృతి చెందడంతో అతని కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.

## ఆ విషయంలో చొరవ తీసుకోండి

**మొదటిపేజీ తరువాయి -** ఇవి ప్రజల మధ్య విద్వేషాలను రగిలించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ముఖ్యంగా, లోక్‌సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై చేసిన వ్యాఖ్యలను పొన్నం ప్రభాకర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చంద్రబాబు చొరవ తీసుకోవాలని, ఈ మేరకు స్పీకర్‌కు లేఖ



రాయాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు, తన మిత్రపక్ష నేతలకు సర్దిచెప్పి ఇలాంటి సున్నితమైన అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చూడాలని అన్నారు.రాష్ట్రం విడిపోయి దశాబ్ద కాలం గడిచినా, ఇంకా పాత గాయాలను రేపేలా మాట్లాడటం వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని మంత్రి స్పష్టం చేశారు. "రెండు రాష్ట్రాలు పాత విభేదాలను పక్కనపెట్టి, పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం" అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు తన వినతిని అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# పోషణ పక్వాడ పోస్టర్ ఆవిష్కరణ

- అంగన్వాడీ సిబ్బంది సేవలు ప్రశంసనీయమం ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-** ప్రత్తిపాడు టీడీపీ పార్టీ కార్యాలయంలో 8వ పోషణ పక్వాడ పోస్టర్‌ను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి,శంఖవరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ సిడిపిఓ పర్వత వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.రెండు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు మంచి అలవాట్లు నేర్పిస్తూ,పౌష్టికాహారం అందిస్తూ వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడీ సిబ్బందిపై ఉందన్నారు.తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని అభినందించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు చక్రవేణి,సూర్యకుమారి,వరలక్ష్మి,మంగారత్నం,రజని,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


www.akshratimes.com



తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం

గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా


## సూర్య పీఠం ట్రస్టు నిర్వహిస్తున్న అన్నదానం నిమిత్తం ఫిక్స్డ్ డిపాజిట్ కు 1,00,100/రూ విరాళమిచ్చిన విశ్రాంత ఏ ఈ శిరిపురపు సాంబశివరావు



**గోకవరం,ఏప్రిల్21.అక్షర టైమ్స్:**-సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో సూర్య పీఠం ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్నదానమునకు ఫిక్స్డ్ డిపాజిట్ నిమిత్తం గోకవరం వాస్తవ్యులు విశ్రాంత ఏ ఈ శిరిపురపు సాంబశివరావు 1,00,100/రూ ట్రస్టు ఫౌండర్ ట్రస్టీ తోట సాయిబాబుకు అందించారు. ఈ సందర్భంగా తోట సాయిబాబు మాట్లాడుతూ సూర్య పీఠములో ప్రస్తుతం ఆదివారం అన్నసంతర్పణ నిర్వహిస్తున్నామని పీఠం పనులు పూర్తి అయ్యి భగవంతుని ప్రతిష్ట అనంతరం నిత్యాన్నదానం చేయబోవు ఆలోచనలో ఉన్నామని మా ఆలోచనను ఆమోదిస్తూ నిత్యాన్నదానం నిమిత్తం1,00,100/రూ ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన సాంబశివరావుకి మా ట్రస్టు తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం స్థలదాత అక్షింతల రాజా ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు,పిల్లంగోరు పాపారావు,నంగినీడి రాంబాబు,దేవిశెట్టి చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ యువకుడి భూమి పత్రాలు గల్లంతు

- సమాచారా విజ్ఞప్తి



**హైదరాబాద్,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-**హైదరాబాద్‌కు చెందిన పి.ఎల్. కార్తిక్ కుమార్ కుటుంబానికి సంబంధించిన కీలక భూమి పత్రాలు గల్లంతైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. ఈ నెల 7వ తేదీన కీసర ఉప నమోదు కార్యాలయం వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు బాధితుడు వెల్లడించారు.వివరాల్లోకి వెళ్తే, కార్తిక్ కుమార్ తన తల్లి వై. లక్ష్మీనారాయణి భర్త పేరుపై ఉన్న భూమికి సంబంధించిన పత్రాలకు బంధక వివరాల ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసేందుకు కార్యాలయానికి వెళ్లిన సమయంలో ఈ పత్రాలు కనిపించకుండా పోయినట్లు తెలిపారు. అవసరమైన ప్రక్రియల కోసం తీసుకెళ్లిన ఈ పత్రాలు అనూహ్యంగా అదృశ్యమవడం కుటుంబాన్ని కలవరపెడుతోంది. గల్లంతైన పత్రాల్లో 1988 సంవత్సరానికి చెందిన డాక్యుమెంట్ నంబర్ 1383తో కూడిన భూమి రిజిస్ట్రేషన్ పత్రం, అలాగే కళావతి లక్ష్మీనారాయణ గారి మరణ ధృవీకరణ పత్రం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పత్రాలు ఎవరికైనా లభించిన పక్షంలో వెంటనే 9666 266687 నంబర్‌కు సమాచారం అందించాలని పి.ఎల్. కార్తిక్ కుమార్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు కూడా ఈ ఘటనపై దృష్టి సారించి సహకరించాలని కోరుతున్నారు.

## చర్లపల్లిలో అభివృద్ధి దిశగా అడుగులు

- ఈసీ నగర్‌లో రోడ్ల పనులకు శ్రీకారం





**చర్లపల్లి,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి డివిజన్ పరిధిలో కాలనీల అభివృద్ధికి మరింత వేగం చేకూరుస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పలు పనులకు శ్రీకారం చుట్టారు. ఈసీ నగర్‌లో రూ. 58 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కాలనీల్లో దీర్ఘకాలంగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడం తన ప్రాధాన్యత అని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ప్రతి కాలనీకి సౌకర్యవంతమైన జీవన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బూడిద శ్రవణ్ కుమార్ గౌడ్, సీహెచ్ పద్మిని, కాసుల ఇందిరా గౌడ్, సీహెచ్ ప్రసాద్, ఆ కృష్ణ రెడ్డి, గోపాల కృష్ణ, లక్ష్మి, కాలనీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భయపడే సమయం కాదు - పోరాడే సమయం







- జాతీయ చైర్మన్ కొమ్మోజు రమేష్ పిలుపు

**కాకినాడ/తిరుపతి,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-**ఫోరం ఫర్ ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయుడుపేట నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం తిరుపతి జిల్లా నాయుడుపేటలోని అంబేద్కర్ భవనంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సంస్థ జాతీయ చైర్మన్ డా. కొమ్మోజు రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పి. బుచ్చిబాబు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. వెంకట వేణు, బి. వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు డా. ఎం. చంద్రకళ, అలాగే నాయుడుపేటకు చెందిన పెద్దలు వెంకటేశ్వర్లు, నాగూరయ్య, సుబ్రహ్మణ్యం, పద్మనాభం, రామచంద్రయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పంగులూరు బుచ్చిబాబు నాయుడుపేట నూతన కమిటీని ప్రకటించారు.అధ్యక్షుడిగా టి. రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఎం. ముత్యాలయ్య, కార్యదర్శిగా జి. శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా సిహెచ్. మురళి, కోశాధికారిగా మొగల్ సాజిదా, సభ్యులుగా టి. అర్జున్ అయ్యా, ఈ. వెంకట రమణయ్య, వై. రామయ్య, షేక్ మస్తాన్, సిహెచ్. సుధాకర్, షేక్ పైరోజు, మనమ్మ ఎన్నికయ్యారు. లీగల్ అడ్వైజర్‌గా ప్రముఖ న్యాయవాది ఎం. సౌమ్యను నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ జాతీయ చైర్మన్ డా.కొమ్మోజు రమేష్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాలు, ఐడీ కార్డులు అందజేశారు. అలాగే ఉమెన్ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా డా. ఎం. చంద్రకళను ప్రకటించి, వారికి కూడా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డా. కొమ్మోజు రమేష్ మాట్లాడుతూ.,డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే గారు కలలుగన్న సమానత్వ సమాజం కోసం మనం పని చేయాలి. వారు చూపిన మార్గం విద్య, అవగాహన, హక్కుల సాధన. ఈ సంస్థను స్థాపించిన ప్రధాన ఉద్దేశం ప్రజలకు సమాచార హక్కు మరియు మానవ హక్కులపై అవగాహన కల్పించడం.ఆర్టీఐ చట్టం ప్రజల చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధం. దీని ద్వారా అవినీతిని వెలికితీసి, ప్రజలకు న్యాయం సాధించవచ్చు. మానవ హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా లభించాలి. వాటి పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాలి" అని అన్నారు. అలాగే యువత అంబేద్కర్, పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, న్యాయం, పారదర్శకత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫోరం కార్యకలాపాలను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు, మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మన ఊరు బడిని కాపాడుదాం ప్రభుత్వ విద్యా రంగాన్ని ప్రోత్సహిద్దాం

- బడి పిలుస్తుంది కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు









**కాకినాడ,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-** మన ఊరు బడిని కాపాడుకొని, ప్రభుత్వ విద్యా రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు మెరుగుపరిచి, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని కల్పిస్తున్నామని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక దుమ్మలపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ ప్రాంతంలో మంగళవారం యూటీఎఫ్ కాకినాడ నగర శాఖ తరపున ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రారంభించారు.పాఠశాల పరిసరాలలోని దుమ్ములపేటలో ఇంటింటికి వెళ్లి పిల్లలను మున్సిపల్ పాఠశాలలో జాయిన్ చేయాలని తల్లి తండ్రులను కోరారు. పాఠశాల ప్రమాణాల గురించి స్థానికులను అడిగి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మెరుగైన బోధన చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను జాయిన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి మొదట ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగిస్తుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, దుమ్ములపేట ప్రైమరీ స్కూల్ ని హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా అసంపూర్ణంగా ఉన్న నూతన తరగతి గదులు తక్షణమే పూర్తి చేసి పాఠశాల రీ ఓపెనింగ్ సమయానికి విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ ఎంఈఓ -2 సిహెచ్ రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ధర్మరాజు, స్థానిక నాయకులు తుమ్మల సునీత రమేష్, ఎరిపిల్లి రాము, మూగు రాజు, చొదు పిల్లి సతీష్, మాదే ఆంద్రియా, మోసా పేతురు, రాజేశ్వరి, ఎర్రిపెల్లి సత్తిబాబు, మోస ఏసేబు, ఎస్ కె నఫీసా సుల్తానా, ఎస్ ఎం సి చైర్మన్ కొండెల జగన్నాదం యుటిఎఫ్ నాయకులు సిహెచ్.వి. రమణ, కె.సువర్ణ రాజు, సిహెచ్ ఆశీర్వాదం, కెఎంకె మూర్తి, సిహెచ్ వరహాలు బాబు, వజ్రపు మహేష్, కె. భూపతి రెడ్డి, ఎం. అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు కొప్పుల వేణ రెడ్డికి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు

- జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మీసాల ప్రశాంత్

**పెన్ పహాడ్,ఏప్రిల్21.అక్షర టైమ్స్:**-సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం తపించే నేత కొప్పుల వేణ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మీసాల ప్రశాంత్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీసాల ప్రశాంత్ మాట్లాడుతూ.. సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వేణ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న వ్యక్తి వేణ రెడ్డి అని ప్రశంసించారు."రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మన ప్రియతమ నేత కొప్పుల వేణ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని మీసాల ప్రశాంత్ ఆకాంక్షించారు.




## నంబర్ ప్లేట్లలో అక్రమాలకు చెక్ మల్కాజిగిరిలో భారీ స్థాయిలో పోలీసుల ప్రత్యేక డ్రైవ్





**మల్కాజ్గిరి,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-**మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో వాహనాల నంబర్ ప్లేట్లలో జరుగుతున్న అక్రమాలపై ట్రాఫిక్ పోలీసులు మంగళవారం విస్తృత స్థాయిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రహదారి భద్రతను పెంపొందించడం, నేరాల్లో పాల్గొనే వాహనాలను సులభంగా గుర్తించడం లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. తిరుమలగిరి, మల్కాజిగిరి ట్రాఫిక్ విభాగాల పరిధిలోని ప్రధాన కూడళ్లు, రద్దీ మార్గాలు, వాణిజ్య కేంద్రాల వద్ద ప్రత్యేక బృందాలు వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించాయి. ఆకర్షణీయంగా మార్చిన నంబర్ ప్లేట్లు, అక్షరాలు స్పష్టంగా కనిపించని విధంగా డిజైన్ చేసినవి, నిబంధనలకు విరుద్ధంగా అక్షరాల పరిమాణం, ఖాళీలు మార్చినవి, పూర్తిగా నంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న వాహనాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 450 కేసులు నమోదు చేసి రూ.80 వేల జరిమానా విధించారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తున్న 66 మంది వాహనదారులపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచే ప్రక్రియను ప్రారంభించారు. మూడోసారి కూడా నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఉన్న నంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల నేర పరిశోధనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, సీసీ కెమెరాల్లో వాహనాల గుర్తింపు కష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇది రహదారి భద్రతకు కూడా ప్రమాదకరమని తెలిపారు. వాహన యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతితో ఉన్న ప్రమాణ నంబర్ ప్లేట్లను మాత్రమే వినియోగించాలని, ఆకర్షణ కోసం చేసే మార్పులను వెంటనే తొలగించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# చిన్నారులకు జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచండి

## సూపర్ వైజర్ సి హెచ్. సుభాషిణి



**దొనకొండ,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-** దొనకొండ మండలం ఆరవెళ్లపాడు సెక్టార్ గంగదేవి పల్లి వన్, టూ అంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ సిహెచ్. సుభాషిని ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ0-3 సంవత్సరాల పిల్లల్లో 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుంది, స్క్రీన్ టైం తగ్గించి రోజు ఆరు బయట ఒక గంట ఆడుకోవాలి, పిల్లలు ఫోన్ మరియు టీవీ కి దూరంగా ఉంచాలి అని, జీరో టు త్రీ ఇయర్స్ పిల్లలు అభివృద్ధి ఈ వయసులోనే ఎక్కువ శాతం జరుగుతుంది అని పేర్కొన్నారు. అలాగే జంక్ ఫుడ్ ను దూరం చేసి చిన్నారులకు సెల్ ఫోన్ ఇవ్వకుండా తల్లిదండ్రులు అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్యలు వారితో సమయం వెచ్చించాలని, ఇంట్లో తయారు చేసుకునే ఆహారంలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని, బయట ఆహారం చిన్నారులకు సెల్ ఫోన్ ఇవ్వకుండా ఇంట్లో తయారు చేసుకునే ఆహారంలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని, బయట ఆహారంలో ఊబకాయం హెల్తి ఫుడ్ పిల్లలకు అలవాటు చేయాలి అని, ముఖ్యంగా ప్యాకెట్లలో ఉండే పదార్థాలు పిల్లలకు ఇవ్వకుండా ఉండాలి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, రవణమ్మ, ఆయాలు, తల్లులు పాల్గొనడం జరిగినది.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# జంక్ ఫుడ్ తో చిన్నారులకు అనారోగ్యం: సూపర్ వైజర్ బి. సునీత








**దర్శి,ఏప్రిల్ 21.అక్షర టైమ్స్:** -చిన్నారుల ఎదుగుదలకు జంక్ ఫుడ్స్ హాని కలిగిస్తాయని తాళ్లూరు మండల సెక్టార్ సూపర్వైజర్ బి సునీత అన్నారు. మంగళవారం తాళ్లూరు మండలం , రాజానగరం గ్రామములో పోషణ పక్వాడ కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్ బి. సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులతో జంక్ ఫుడ్ మాన్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రోడ్ల ప్రక్కన తయారుచేసే న్యూడిల్స్, మైదా వస్తువులు తినటం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. తల్లులు పిల్లలకు సాంప్రదాయ ఆహార పదార్థాలను తయారు చేసి పెట్టాలని అన్నారు. అలాగే చిన్నారుల శారీరక మానసిక ఎదుగుదలకు కొన్ని రకాల సంప్రదాయ ఆహారాలను అలవాటు చేయాలని అన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పిల్లలకు పప్పు, కూరగాయలతో చేసిన ఆహారం, పాలు గుడ్లు, కోడి మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఆధారిత ఆహారం వారి పెరుగుదలకు ఎంతో మంచిదని అన్నారు. అలాగే పిల్లలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని అన్నారు. చిన్నపిల్లలు సెల్ ఫోన్ చూడటం వలన మెదడు పెరుగుదల తగ్గిపోతుందని ఆమె అన్నారు. పిల్లలకు సున్నా నుండి రెండు సంవత్సరముల లోపు మెదడు 80% పెరుగుదల ఉంటుందని ఆమె అన్నారు. కనుక పిల్లలను ఎక్కువ శాతం తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో అలవాటు పడేటట్లు తల్లిదండ్రులు చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు ఎం విజయలక్ష్మి, షేక్ కరిమున్నీసా, బి నిలవేణి,ఆయాలు, అంగన్వాడి పరిధిలో గల తల్లులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోండి

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**ఒంగోలు,ఏప్రిల్ 21.అక్షర టైమ్స్:-** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి ని కోరారు. మంగళవారం సాయంత్రం ఒంగోలులో తన ఛాంబర్ లో జేసి ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ,టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో దాదాపు 20వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారని కొనుగోలు చేసే నాధుడు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, అందుకు దర్శి నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డు కేంద్రంలో ఏర్పాటు చేయాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. దీనిపై జేసి స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ని కూడా కోరడం జరిగిందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. అదేవిధంగా పౌరసరఫరాల లో నియోజకవర్గ కేంద్రానికి దొనకొండలో మాత్రమే ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్ మాత్రమే ఉందని దీనివల్ల డీలర్లకు 70 కిలోమీటర్లు రవాణా చార్జీలు భారం అవుతున్నాయని మరో ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్ ను దర్శి లో ఏర్పాటు చేయాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. అదేవిధంగా మండల రెవిన్యూ కార్యాలయాలలో సిబ్బంది కొరత తదితర అంశాలపై జేసి తో సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెన్షన్ పంపిణీ, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, ప్రభుత్వ పథకాలపై దర్శి నియోజకవర్గంలో సమీక్ష నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయాలని డాక్టర్ లక్ష్మీ జెసి ని కోరడం జరిగింది. ఆ అంశాలపై జేసి సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు.



**జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన గొట్టిపాటి దంపతులు.......**

శాంతిభద్రలపై సమీక్ష పై దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మంగళవారం సాయంత్రం ఎస్పీ బంగాళాలో ఎస్పీ తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని శాంతిభద్రతల పై సమీక్షించారు. దర్శిలో ప్రశాంతతకు సహకరిస్తున్న పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. అయితే సిబ్బంది కొరతను అధికమించేందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. రాజకీయపరమైన కేసులను తొలగించాలని కోరారు. జిల్లా విభజన కొత్త డివిజన్లో ఏర్పాటు దొనకొండ మండలం దర్శి పోలీస్ సబ్ డివిజన్ కలిసిన నేపథ్యంలో దర్శి రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కూడా డాక్టర్ లక్ష్మీ వివరించారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో విన్నవించడం జరిగిందని డాక్టర్ లక్ష్మీ వివరించారు..

# ఎడ్ల పందాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ







**దర్శి,ఏప్రిల్ 21.అక్షర టైమ్స్:-** నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామంలో కీ. శే. మండవ వెంకట్రావు మెమోరియల్ ఆధ్వర్యంలో గుమ్మడి సాయిబాబా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఎడ్ల పందాల ప్రారంభోత్సవ కార్య క్రమంలో దర్శి తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎడ్ల పందాలను తిలకించారు. గుమ్మడి సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఎడ్ల పోటీలలో డాక్టర్ లక్ష్మి తో పాటు టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ , జిల్లా పి డి సి సి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, మరియు నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి: ఎస్ ఐ. ఎం. శివ



**కురిచేడు,ఏప్రిల్ 21.అక్షర టైమ్స్:-** దేవాలయాల వద్ద దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై ఎం శివ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం. శివ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చెరువుల వద్దకు, కుంటల వద్దకు, కాలువల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు.

# ప్రతి రోజూ ఒక పాఠశాలలో అధికారులు భోజనం చేయాలి

### తల్లికి వందనం పడిందో లేదో డీఈఓ బాధ్యత తీసుకోవాలి

### విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తే కూటమి ధ్యేయం

### అద్దంకిలో విద్యార్థులకు 11,044 ఉచిత సైకిళ్ల పంపిణీ

### విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి









**ఒంగోలు,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-(బ్యూరో, షేక్. కరిముల్లా):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తును అందించడమే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం అద్దంకి నియోజవర్గంలో పర్యటించారు. ముందుగా సంతమాగులూరు మండలం, కొప్పరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 72 మంది విద్యార్థులకు ఆసిస్ట్ స్వచ్ఛంధ సంస్థ సహకారంతో ఉచితంగా సైకిళ్లను అందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి విద్యార్థులతో ఇష్టాగోష్ఠి సంభాషించారు. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 11,044 సైకిళ్లన పంపిణీ ఉచితంగా పంపిణీ చేశామన్నారు. దీనికి ఎందరో దాతలు సహకరించారన్న మంత్రి గొట్టిపాటి, మంచి పని చేయడానికి అందరూ ముందుకు వస్తారని తెలిపారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందన్న ప్రశ్నకు విద్యార్థులు బావుందని మంత్రి గొట్టిపాటికి సమాధానం చెప్పారు. మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో రాజీ పడకూడదన్నారు. ప్రతి రోజూ ఏదో ఒక పాఠశాలలో అధికారులు మధ్యాహ్న భోజనం చేయాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. ఈ విషయాన్ని ఇంతకు ముందే చెప్పినా ఎందుకు పాటించడం లేదని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు కూడా మధ్యాహ్న భోజనం చేస్తూ పాఠశాల భోజనాల నాణ్యతను పరిశీలించాలన్నారు.

**అధికారులు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి......**

కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. గతంలో ఒక్కో స్కూలుకు ఒకే టీచర్ ఉన్న పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని డిఎస్సీ ద్వారా ఒకేసారి 16,00కుపైగా టీచర్ పోస్టులను భర్తీ చేశారన్నారు. నాణ్యమైన బ్యాగు, యూనిఫాం, షూలతో పాటు చదివే అందరికీ తల్లికి వందనం అందజేస్తున్నామన్నారు. తల్లికి వందనం నగదు లబ్ధిదారులకు అందుతుందో లేదో చూడాలని, అందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత డీఈఓ, ఎంఈవో, ఇతర అధికారులదే అని మంత్రి గొట్టిపాటి తేల్చి చెప్పారు. కొప్పరం పాఠశాలకు త్వరలోనే డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలక కాంపౌండ్ వాల్ కు రూ.20 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, ప్రహరీ గోడ నిర్మాణం కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. పాఠశాలలో కార్యక్రమం పూర్తి అయిన తరువాత మంత్రి గొట్టిపాటి గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అధికారులకు అందించిన ఆయన, వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కొప్పారం గ్రామంలోని మసీదును మంత్రి గొట్టిపాటి సందర్శించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నేతలు మంత్రి గొట్టిపాటిని సన్మానించారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వంలోనే అందరికీ రక్షణ ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**కొమ్మాలపాడులో కాపు కమ్యూనిటీ భవనం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి....**

అద్దంకి నియోజకవర్గం, సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడులో రూ.50 లక్షలతో నిర్మించిన కాపు కమ్యూనిటీ భవనాన్ని మంగళవారం మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో దాతల సహాయంతో నియోజకవర్గం మొత్తం మీద సుమారు 30 కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నామన్నారు. కొమ్మాలపాడులోనే ఇప్పటి వరకు సుమారు రూ.1.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన వెల్లడించారు. మండలంలో ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే ఏల్చూరు దగ్గర 11 ఎకరాల్లో 132 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం ప్రారంభిస్తామని ట్టిపాటి స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను, సంక్షేమ, అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న కూటమి పాలనలో తేడాను ప్రజలే గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు

# నూర్జన్ పేట 'విద్యా కుసుమం' బాణోత్ హుస్సేన్



**పెన్ పహాడ్,ఏప్రిల్21.అక్షర టైమ్స్:** -సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం నూర్జన్ పేట గ్రామానికి చెందిన బాణోత్ హుస్సేన్ విద్యా రంగంలో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించారు. ప్రతిష్టాత్మక సన్ రైస్ యూనివర్సిటీ రాజస్థాన్ ఎడ్యుకేషన్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసి, గౌరవప్రదమైన డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రూపామ్ జైన్ పర్యవేక్షణలో సాగించిన ఈ పరిశోధన సఫలీకృతమై, వర్సిటీ అధికారుల చేతుల మీదుగా ఆయన ఈ పట్టాను స్వీకరించారు. ఒక సామాన్య గ్రామం నుండి వచ్చి, సన్ రైస్ యూనివర్సిటీ రాజస్థాన్ వంటి మహోన్నత వేదికపై పీజీ, పీహెచ్డీ సాధించడం తనకెంతో గర్వకారణమని హుస్సేన్ ఈ సందర్భంగా ఉద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలకు నిరంతరం తోడ్పడిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్లో కౌన్సలర్గా, ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న హుస్సేన్, వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. ఈ అద్భుత విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించి, నూర్జన్ పేట గర్వించదగ్గ బిడ్డ అంటూ కొనియాడారు. హుస్సేన్ సాధించిన ఈ విజయం గ్రామంలోని ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు





**దొనకొండ,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-** ప్రకాశం జిల్లా, దొనకొండ మండలంలో విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదిశంకరాచార్యులు (క్రీ.శ. 8వ శతాబ్దం - సాధారణంగా అంగీకరించబడిన కాలం) హిందూ ధర్మాన్ని పునరుద్ధరించిన అత్యంత ప్రభావవంతమైన భారతీయ తత్త్వవేత్త, సన్యాసి మరియు అద్వైత వేదాంత సిద్ధాంతకర్త, శివుని అంశతో జన్మించారని, జన్మదిన వేడుకను బ్రాహ్మణ సంఘం వారు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ఘనంగా, పూజ కార్యక్రమాలలో ప్రత్యేక దంపతులుగా దొనకొండ ఎస్సై ఎల్ రామకృష్ణ దంపతులు పాల్గొన్నారు. వివరాల్లోనికి వెళ్ళగా ఆదిశంకరాచార్యులు (క్రీ.శ. 8వ శతాబ్దం , కేవలం 32 సంవత్సరాల స్వల్ప జీవితంలో దేశమంతటా పర్యటించి సనాతన ధర్మాన్ని ప్రచారం చేశారు. కేరళలోని 'కాలడి' గ్రామంలో, నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలో శివగురువు, ఆర్యంబ దంపతులకు జన్మించారు. ప్రస్థానం: బాల్యంలోనే వేదాలను అభ్యసించి, అద్భుతమైన పాండిత్యం సంపాదించారు. ఎనిమిదేళ్ల వయస్సులోనే సన్యాసం స్వీకరించి, గురువు కోసం కాశీకి వెళ్లారు. అద్వైత సిద్ధాంతం: "బ్రహ్మ సత్యం జగన్మిథ్య, జీవో బ్రహ్మైవ నాపరః" (బ్రహ్మం ఒక్కటే సత్యం, ప్రపంచం మిథ్య, జీవుడు బ్రహ్మమే) అనే అద్వైత వేదాంతాన్ని ఆయన బలంగా ప్రతిపాదించారు. రచనలు: ప్రస్థానత్రయి (ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలు) పై భాష్యాలు (వ్యాఖ్యానాలు) రాశారు. వివేక చూడామణి, భజగోవిందం, సౌందర్యలహరి వంటి అనేక స్తోత్రాలు, గ్రంథాలను రచించారు. దిగ్విజయ యాత్ర: దేశవ్యాప్తంగా పర్యటించి, పండితులతో వాదించి, అద్వైత సిద్ధాంతాన్ని స్థాపించారు. మండన మిశ్రుడు వంటి ప్రముఖులను వాదనలో ఓడించి, శిష్యులను చేసుకున్నారు. మఠాల స్థాపన: సనాతన ధర్మ ప్రచారం కోసం భారతదేశంలో నాలుగు దిక్కులా నాలుగు మఠాలను స్థాపించారు. శృంగేరి శారదా పీఠం (దక్షిణ - కర్ణాటక), ద్వారకా శారదా పీఠం (పశ్చిమ - గుజరాత్), పురీ గోవర్ధన పీఠం (తూర్పు - ఒడిశా), జ్యోతిర్మఠం (ఉత్తర - ఉత్తరాఖండ్) ఆదిశంకరాచార్యులు జ్ఞాన మార్గానికి గొప్ప పీఠాన్ని వేసి, హిందూ మతంలో ఉన్న ఆచార సంప్రదాయాలను, భక్తిని సమన్వయం చేస్తూ సనాతన ధర్మాన్ని ఒక క్రమ పద్ధతిలో నిలబెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి దంపతులుగా దొనకొండ ఎస్సై ఎల్ రామకృష్ణ, ధర్మకర్త ఎస్ బాలిరెడ్డి పలువురు సీనియర్ బ్రాహ్మణులు మరియు దొనకొండ మండల బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# కిషోరి వికాసం పేరుతో ప్రాంతీయ వర్క్ షాప్








**ఒంగోలు,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-** వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా మంగళవారం ప్రకాశం భవనంలో ' కిషోరి వికాసం ' పేరుతో ప్రాంతీయ వర్క్ షాప్ ను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం , నెల్లూరు, మార్కాపురం జిల్లాల నుండి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కిషోర్ బాలబాలికల్లో లైఫ్ స్కిల్స్ నాయకత్వం, వారిలో వారికి నమ్మకం కల్పించడం, అలాగే ఈ సమ్మర్ హాలిడేస్ లో బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ లేకుండా చేయడం, ఈ బాలికల లో ఎడ్యుకేషన్ కొనసాగించడం, స్కూల్ డ్రాప్ అవుట్ తగ్గించడం, ఫిజికల్ యాక్టివిటీస్, వారిలో వారికి సృజనాత్మకత్వం పెంచడం ముఖ్య ఉద్దేశంగా వేసవి క్యాంపులను నిర్వహిస్తారు. ఈ హాలిడేస్ లో సచివాలయశీ లెవెల్లో బాలబాలికల పీర్ గ్రూప్ ఏర్పాటు చేసి వారిలో వారికి బృందం చర్చలు ఏర్పాటు చేసి ఒకరి సమస్యలు అందరూ తెలుసుకొని వారిలో వారికి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేలాగే ఈ సమ్మర్ కిషోర్ వికాసం తోడ్పడుతుంది.

కిషోరి బాలబాలికల సమ్మర్ క్యాంపు ఉద్దేశం....

1. హెల్త్ న్యూట్రిషన్
2. బాల్య వివాహాలు నిరోధించడం
3. జెండర్ ఈక్విటీ
4. చైల్డ్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్
5. డిజిటల్ సేఫ్టీ
6. నాయకత్వం అండ్ టీం వర్క్
7. ఫిజికల్ ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్
8. కమ్యూనిటీ పార్టిసిపేషన్ అండ్ రెస్పానిబులిటీ
9. క్రియేటివిటీ అండ్ టాలెంట్ డెవలప్మెంట్

ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ మనోరంజని , ఐసిడిఎస్ పిడి నాగమణి , స్కూల్ ఎడ్యుకేషన్ , మెడికల్, సెర్ప్ , ఐసిడిఎస్ , ఐసిపిఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చాలా సేఫ్.. రాత్రిపూట ఒంటరిగా నడిచా

**హైదరాబాద్‌లో రాత్రిపూట ఒంటరిగా నడిచానన్న యువతి**

**నగరంలో మహిళలకు పూర్తి భద్రత ఉందని ప్రశంస**

**ఉద్యోగం కోసం వచ్చి, నగరం చూసి ఫిదా అయ్యానన్న యువతి**

**తొలుత ముంబైలో స్థిరపడాలనుకున్నానని వెల్లడి**

**యువతి వీడియో సోషల్ మీడియాలో వైరల్.. నెటిజన్ల స్పందన**



హైదరాబాద్ నగరంలో మహిళల భద్రతపై ఓ యువతి పంచుకున్న అనుభవం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. లీషా అనే యువతి రాత్రిపూట నగరంలో ఒంటరిగా నడిచిన తన అనుభవాన్ని వివరిస్తూ పోస్ట్ చేసిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. భాగ్యనగరం మహిళలకు అత్యంత సురక్షితమైన నగరమని ఆమె తన వీడియోలో కొనియాడింది. ఉద్యోగ రీత్యా హైదరాబాద్ వచ్చిన లీషా, ఒకరోజు రాత్రి 11 గంటల సమయంలో తన ఇంటికి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లారు. ఆ సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని వివరిస్తూ... "రాత్రిపూట ఒంటరిగా దాదాపు నాలుగు కిలోమీటర్లు నడిచాను. ఈ సమయంలో నాకు ఎలాంటి వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు ఎదురుకాలేదు. ఎంతో సురక్షితంగా అనిపించింది" అని ఆమె తెలిపారు. హైదరాబాద్ రాకముందు, ముంబైలో స్థిరపడాలని కలలు కన్నానని, హైదరాబాద్‌ను ఒక పాత నగరంగానే భావించానని ఆమె పేర్కొన్నారు. అయితే, ఇక్కడికి వచ్చాక తన అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని లీషా వివరించారు. "హైదరాబాద్ చూడటానికి చాలా అందంగా ఉంది. ఇక్కడి మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయి. ప్రజలు ఎంతో మర్యాదగా ఉంటారు. పగలు కాస్త వేడిగా ఉన్నా, రాత్రి వాతావరణం చాలా చల్లగా, ఆహ్లాదకరంగా ఉంటుంది" అని ఆమె ప్రశంసించారు. హైదరాబాద్‌ను తప్పకుండా సందర్శించాలని ఆమె అందరికీ సలహా ఇచ్చారు. ఈ వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ అయిన కొద్ది సమయంలోనే వైరల్ అయింది. నెటిజన్ల నుంచి దీనిపై భిన్నమైన స్పందనలు వస్తున్నాయి. చాలామంది ఆమె మాటలతో ఏకీభవించారు. "నేను కూడా ఇటీవలే హైదరాబాద్ వచ్చాను, మీరు చెప్పింది నిజం" అని ఒకరు కామెంట్ చేయగా, "ఒక్కసారి హైదరాబాద్ వస్తే, మళ్లీ వదిలి వెళ్లలేరు" అని మరొకరు రాశారు. చాలా మంది హైదరాబాద్‌ను "అద్భుతమైన నగరం" అంటూ ఆమె అభిప్రాయాన్ని సమర్థించారు.

# తుపాకీ కాల్పులు.. కత్తులతో దాడి.. రణరంగంగా మారిన జర్మనీ గురుద్వారా

**జర్మనీలోని ఓ గురుద్వారాలో రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ**

**కత్తులు, తుపాకీతో దాడి.. 11 మందికి గాయాలు**

**ఆధిపత్య పోరు, నిధుల వివాదమే కారణమని పోలీసుల అనుమానం**

**రంగంలోకి దిగిన ప్రత్యేక పోలీసు బృందాలు.. ఒకరి అరెస్ట్**

**ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్**



జర్మనీలోని మోయెర్స్ నగరంలో ఉన్న ఓ గురుద్వారాలో రెండు వర్గాల మధ్య హింసాత్మక ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం జరిగిన ఈ ఘటనలో కనీసం 11 మంది గాయపడ్డారు. గురుద్వారాలో ఆధిపత్యం, నిధుల నియంత్రణ వంటి అంశాలే ఈ ఘర్షణకు దారితీసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

**అసలేం జరిగిందంటే..!**

ప్రార్థనా మందిరంలో రెండు గ్రూపుల మధ్య మాటామాటా పెరిగి అది కాస్తా తీవ్ర ఘర్షణకు దారితీసింది. దాదాపు 40 మంది ఈ గొడవలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు కత్తులు, కిర్పాన్ల వంటి పదునైన ఆయుధాలతో దాడి చేసుకున్నారు. కొందరు పెప్పర్ స్ప్రే కూడా ఉపయోగించారు. ఘర్షణకు సంబంధించిన భయానక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ప్రత్యేక వ్యూహాత్మక విభాగాలు సహా భారీ ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొత్త డైరెక్టర్ల బోర్డు ఎన్నిక, గురుద్వారా నిధులపై నియంత్రణ వంటి విషయాల్లో మాజీ, ప్రస్తుత బోర్డు సభ్యుల మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నాయని, అవే ఈ దాడికి కారణమై ఉండవచ్చని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. "ఇది పక్కా ప్రణాళికతో జరిగిన దాడి. ప్రార్థనలు మొదలవడానికి ముందే దాడి చేసిన వారు పెప్పర్ స్ప్రే చల్లారు. వారిలో ఒకరు తుపాకీతో కాల్పులు జరపగా, మరికొందరు కత్తులతో దాడి చేశారు" అని ఓ వ్యక్తి వివరించారు. గాయపడిన వారికి అక్కడికక్కడే వైద్య సిబ్బంది చికిత్స అందించారు. ఎవరి ప్రాణానికీ ప్రమాదం లేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒక అనుమానితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో లభించిన తూటా కేసింగ్‌ల ఆధారంగా అది బ్లాంక్-ఫైరింగ్ పిస్టల్ అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. తుపాకీని ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ ఘటనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ విభాగం దర్యాప్తు చేస్తోంది.

# ఉద్యోగుల స్థానికతపై కొత్త రూల్స్.. అమల్లోకి రాష్ట్రపతి ఉత్తర్వులు

**1975 నాటి ఉత్తర్వుల స్థానంలో 2025 పేరుతో కొత్త నిబంధనలు**

**డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 95 శాతం పోస్టులు స్థానికులకే రిజర్వ్**

**26 జిల్లాల ప్రాతిపదికన జిల్లా, జోనల్, మల్టీ-జోనల్ కేడర్ల పునర్వ్యవస్థీకరణ**

**కేడర్ల మార్పు ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి 27 నెలల గడువు**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కేడర్లు, నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమలులోకి తెచ్చింది. 1975 నాటి పాత విధానాన్ని రద్దు చేస్తూ, "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్, 2025" పేరుతో జారీ అయిన కొత్త రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 26 జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త ఉత్తర్వుల ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగాల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 95 శాతం పోస్టులను స్థానిక అభ్యర్థులకే రిజర్వ్ చేయనున్నారు. జిల్లా, జోనల్, మల్టీ-జోనల్ కేడర్ పోస్టులకు ఈ నిబంధన వర్తిస్తుంది. "స్థానిక అభ్యర్థి" నిర్వచనాన్ని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. సంబంధిత అర్హత పరీక్షకు హాజరైన విద్యా సంవత్సరంతో ముగిసేలా, వరుసగా నాలుగు విద్యా సంవత్సరాలు స్థానిక ప్రాంతంలోని విద్యాసంస్థలో చదివిన వారిని లోకల్ అభ్యర్థిగా పరిగణిస్తారు. కొత్త విధానం ప్రకారం కేడర్లను మూడు స్థాయిలుగా వర్గీకరించారు. జూనియర్ అసిస్టెంట్, తత్సమాన స్థాయి పోస్టులను జిల్లా కేడర్‌గా, ఆపై సూపరింటెండెంట్, ఫస్ట్-లెవల్ గెజిటెడ్ స్థాయి పోస్టులను జోనల్ కేడర్‌గా, డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు ఉన్న పోస్టులను మల్టీ-జోనల్ కేడర్‌గా నిర్ధారించారు. ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ సివిల్ పోస్టులను స్థానిక కేడర్లుగా విభజించే ప్రక్రియను 27 నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ అయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డి కింద ఈ కొత్త ఉత్తర్వులను అమలు చేస్తున్నారు.

# అన్ని విధాలా అండగా ఉంటాం

**ఒంగోలుకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు తెస్తున్నారు**

**కంది రవిశంకర్ తో జాయింట్ కలెక్టర్**

**కల్పనా కుమారిని మర్యాదపూర్వకంగా కలిసిన రవిప్రియ హాస్పిటాలిటీస్ అధినేత**




**ఒంగోలు,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-**రవిప్రియ హాస్పిటాలిటీస్ అధినేత కంది రవిశంకర్ మంగళవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నగర సమీపంలోని చదలవాడలో సుమారు రూ.100 కోట్ల నిర్మాణ వ్యయంతో 148 గదులతో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించేందుకు సంస్థ ముందుకు రాగా, రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ను రవిశంకర్ కలిసి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఆమెకు వివరించారు. ఈ హోటల్ నిర్మాణానికి సంబంధించి రవిప్రియ సంస్థ సమర్పించిన ప్రతిపాదనలకు మార్చి 28న నిర్వహించిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో అనుమతి లభించింది. పలు ప్రోత్సాహకాలు అందించాలని పర్యాటక శాఖకు సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో దీనికి రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 కింద పలు రాయితీలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ హోటల్ నిర్మాణానికి మూలనిధి పెట్టుబడి, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ ఛార్జీలు, తదితర అంశాల్లో ప్రోత్సాహకాలు అందించనున్నారు. ఈ హోటల్‌లో 300 మందికి ఉపాధి కల్పించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆతిథ్య రంగంలో అతిపెద్దదైన రెండవ ప్రాజెక్టు ఒంగోలుకు తీసుకువస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కు రవిశంకర్ చెప్పారు. దీనిపై ఆమె స్పందిస్తూ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా ప్రాజెక్టు చేపట్టబోతున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరఫు నుంచి అవసరమైన సహాయ సహకారాలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: డిఆర్ఓ. చిన ఓబులేసు



**ఒంగోలు,ఏప్రిల్21.అక్షర టైమ్స్:-** వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిజిహెచ్ ను సందర్శించి, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సుపరింటెండెంట్, సెక్యూరిటీ, శానిటేషన్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్ ఏజెన్సీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశమై ఆయా విభాగాల పనితీరును సమీక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులతోపాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. ఆయా విభాగాల విదులపట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో షిఫ్ట్ డ్యూటీ టైమింగ్స్ ను ఖచ్చితం పాటించాలని, ప్రతి విభాగంలో సిబ్బంది విధుల పట్ల ప్రత్యేక నిఘా ఉంటుందని , టైమింగ్స్ పాటించని, విధుల పట్ల అలసత్వం వహించిన సిబ్బంది పట్ల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఆవరణలోకి కుక్కలు, పశువులు, రాకుండా సెక్యూరిటీ సిబ్బంది పటిష్టంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపాలని, ఎప్పుడు ఆసుపత్రి లోపల, ఆవరణలో క్లీన్ గా ఉండేలా సంబంధిత పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సుపరింటెండెంట్ డా. మాణిక్య రావు, సిఎస్ఆర్ఎంఓ డా. మాధవిలత, పరిపాలనాధికారి అద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌కు చైనా సాయం అమెరికా పట్టుకున్న నౌకతో గుట్టురట్టు?

**హర్మూజ్ జలసంధిలో ఇరాన్‌కు చెందిన నౌకను అడ్డగించిన అమెరికా**

**షిప్‌లో క్షిపణుల కోసం రసాయనాలు ఉన్నాయని నిక్కీ హేలీ ఆరోపణ**

**చైనా నుంచి వస్తున్న ఈ నౌక ఇరాన్‌కు చైనా సాయానికి నిదర్శనమన్న హేలీ**

**అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా అభివర్ణించిన ఇరాన్**

అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. హర్మూజ్ జలసంధిలో అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తున్న ఇరాన్ నౌకను అమెరికా నౌకాదళం స్వాధీనం చేసుకుంది. అయితే, చైనా నుంచి వస్తున్న ఈ నౌకలో క్షిపణుల కోసం ఉద్దేశించిన రసాయన సామగ్రి ఉందని రిపబ్లికన్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. "ఈ వారాంతంలో హర్మూజ్ జలసంధిలో అమెరికా పట్టుకున్న నౌక, చైనా నుంచి ఇరాన్‌కు వెళ్తోంది. ఇందులో క్షిపణుల కోసం రసాయన సామగ్రి ఉంది. ఆగమని పదేపదే హెచ్చరించినా అది ఆగలేదు" అని నిక్కీ హేలీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇరాన్ పాలనకు చైనా మద్దతిస్తోందన్న వాస్తవాన్ని ఇకపై విస్మరించలేమని ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా దళాలు 'టౌస్కా' అనే ఇరాన్ జెండా ఉన్న కంటైనర్ షిప్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్‌కు చెందిన చాబహార్ పోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నాయి. ఈ నౌక ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ షిప్పింగ్ లైన్స్ (ఐఆర్ఐఎస్ఎల్) సమూహానికి చెందింది. అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా ఇరాన్ అభివర్ణించింది. దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు చర్చలకు హాజరుకాబోమని స్పష్టం చేసింది. మరోవైపు రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం ఈ నౌకలో సైనిక, పౌర అవసరాలకు వాడే ద్వంద్వ వినియోగ వస్తువులు ఉండవచ్చని అమెరికా భద్రతా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి సహాయం చేస్తోందన్న ఆరోపణలతో అమెరికా ఇప్పటికే 2019లో ఐఆర్ఐఎస్ఎల్ సంస్థపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.



# ‘పింక్ సాల్ట్’ ఆరోగ్యానికి మంచిదేనా

### నిపుణులు ఏమంటున్నారంటే!

### మీరు ఉప్పు వాడకం తగ్గించాలని అనుకుంటున్నారా

### ఈ పింక్ సాల్ట్ వాడితే అనేక ఆరోగ్య ప్రయోజనాలట!



‘ఉప్పు ఎంత తగ్గిస్తే అంత మంచిది, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి’ అని డాక్టర్లు, పోషక నిపుణులు పదే పదే చెబుతుంటారు. అందుకే, సాల్ట్ తగ్గించుకుని తినడంతో పాటు, తక్కువ హాని కలిగించే వాటిని వెతికి మరీ కొంటున్నారు చాలా మంది. ఇందులో భాగంగా ఈ మధ్య మార్కెట్లో ఎక్కువగా కనిపిస్తున్నదే ‘ హిమాలయన్ పింక్ సాల్ట్’. ఈ ఉప్పును వాడడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పింక్ సాల్ట్ వల్ల కలిగే హెల్త్ బెనిఫిట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

హిమాలయన్ పింక్ సాల్ట్‌ను మార్కెట్‌లో రాక్‌సాల్ట్‌గా, పింక్ సాల్ట్‌గా, లైట్ సాల్ట్‌గా లేదా తక్కువ సోడియం సాల్ట్‌గా అమ్ముతుంటారు. ఇది ఆరోగ్యానికి మంచిదని ఆయుర్వేదంలోనూ, సాధారణంగానూ భావిస్తుంటారు. అయితే నార్మల్ ఉప్పుతో పోలిస్తే రాక్ సాల్ట్ అనేది తక్కువ ప్రాసెస్ చేస్తారని నిపుణులు పేర్కొన్నారు. ఇందులో ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని, ఇవి శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి ప్రేగులను శుభ్రపరచడంతో పాటు గట్ హెల్త్‌ను మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**ఖనిజాలు అధికంగా ఉండటం :** పింక్ సాల్ట్‌లో శరీరానికి అవసరమైన ట్రేస్ మినరల్స్‌తో పాటు కాల్షియం, మెగ్నీషియం, ఐరన్?, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయని అధ్యయనంలో పేర్కొంది. ఈ ఖనిజాలు నరాల పనితీరు, కండరాల సంకోచాలు, శరీర ద్రవ సమతుల్యత వంటి ముఖ్యమైన శరీర విధులకు మద్దతు ఇస్తాయంటున్నారు.

**జీర్ణక్రియకు సహాయం :** ఆయుర్వేదం ప్రకారం, రాక్ సాల్ట్ జీర్ణక్రియను మెరుగుపరచడం, కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం వంటి ఉదర సంబంధిత సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని అంటున్నారు. ఇది జీర్ణ ఎంజైమ్?ల ఉత్పత్తిని ప్రేరేపించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.

**ఎలక్ట్రోలైట్, హైడ్రేషన్ :** సాధారణ ఉప్పు శరీరాన్ని డీ హైడ్రేట్ చేస్తుందని, అదే పింక్ సాల్ట్ అయితే బాడీని తేమగా ఉంచుతూ ఎలక్ట్రోలైట్ల స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పింక్ సాల్ట్ నీటి మిశ్రమాన్ని (సోలో వాటర్) తాగినప్పుడు కండరాల తిమ్మిరి తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది.

**తక్కువ సోడియం కంటెంట్ :** సాధారణ ఉప్పుతో పోలిస్తే పింక్ సాల్ట్‌లో సోడియం స్థాయిలు తక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీని వల్ల వంటలో ఒకే పరిమాణాన్ని కొలిచి వాడినప్పుడు, సాధారణ ఉప్పు కంటే తక్కువ సోడియం తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే, బీపీతో బాధపడుతున్న వారు, తక్కువ సోడియం తీసుకోవాలనుకునే వారికి ఇది మంచిదని సూచిస్తున్నారు.రాక్ సాల్ట్‌లో ఖనిజాలు ఉన్నప్పటికీ, అవి చాలా తక్కువ పరిమాణంలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కేవలం ఉప్పు ద్వారానే ఆ ఖనిజాల అవసరాలను తీర్చుకోవడానికి ప్రయత్నించడం మంచిది కాదని సూచిస్తున్నారు. ముఖ్యంగా రాక్ సాల్ట్‌ను వాడుతున్నట్లయితే, సాధారణ ఉప్పు ద్వారా లభించే అయోడిన్‌ను ఇతర ఆహార వనరుల నుంచి తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పు ఏదైనా సరే, ఆరోగ్యకరమైన జీవితం కోసం మితంగానే వాడటం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. రక్తపోటు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే, ఆహారంలో ఉప్పు మార్పుల గురించి వైద్యుల సలహా తీసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.

## ఈ ఆకులు చిన్నగా ఉన్నా.. చేసే మేలు ఎంతో తెలుసా..? ఒకసారి మీరు తిని చూడండి..!



మనం తినే ఆహారంలో సరైన మార్పులు చేసుకుంటే ఆరోగ్యం బాగు చేసుకోవడం పెద్ద కష్టం కాదు. అలాంటి మార్గాల్లో మెంతి ఆకులు ఒకటి. ఇవి పూర్తిగా సహజంగా దొరుకుతాయి. మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవి అందిస్తాయి. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం. మన పెద్దలు.. ముఖ్యంగా పల్లెల్లో ఉండేవాళ్ళు మెంతి ఆకుల గొప్పదనాన్ని చాలా ముందుగానే గుర్తించారు. అయితే ఈ రోజుల్లో నగరాల్లో ఉంటున్న వాళ్ళు ఆరోగ్యకరమైన ఆహారం కావాలని అనుకుంటున్నా.. ఈ చిన్న ఆకుల్లో ఉన్న ఆరోగ్య రహస్యాలను మర్చిపోతున్నారు.

మెంతి ఆకులను పరోటాలు, కూరలు, పచ్చడి లాంటి వాటిలో వాడడం ద్వారా మనం వాటిని సులభంగా మన ఆహారంలో చేర్చుకోవచ్చు. ఈ ఆకుల్లో జీర్ణక్రియకు సహాయపడే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఫైబర్, ప్రొటీన్లు ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా జీర్ణక్రియలు సరిగా జరిగేలా చేస్తాయి.

మధుమేహం ఉన్నవారికి మెంతి ఆకులు చాలా మంచి చేస్తాయి. వీటిలో ఉండే సహజ పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి షుగర్ స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇవి శరీరంలోని అనవసరపు కొవ్వును తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడానికి తోడ్పడతాయి. దీని వల్ల గుండె సమస్యల నుంచి దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుంది.

మెంతులు ఆడవాళ్లకు ఎంతో మేలు చేస్తాయి. బిడ్డ పుట్టాక తల్లి పాలు ఎక్కువ రావడానికి ఇవి సహాయపడుతాయి. అలాగే అరుగుదల సమస్యలు, మలబద్ధకం, గ్యాస్ లాంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహజమైన మందులా పనిచేస్తుంది. మగవాళ్ళ విషయంలో చూస్తే మెంతులు శరీర శక్తిని పెంచడంలో..


సహజ హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో తోడ్పడతాయి. మనసు ఉల్లాసంగా ఉండడమే కాక.. శరీరం దృఢంగా మారడానికి కూడా ఇవి సహాయపడతాయి. మెంతులు రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. సరైన మోతాదులో రోజూ మెంతులను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యాన్ని పూర్తిగా బాగు చేసుకోవచ్చు. మెంతి ఆకులను వాడడం ద్వారా మనం మన ఆరోగ్య ప్రయాణంలో సహజ మార్గాన్ని ఎంచుకున్నట్లే.

## వామ్మో..ఇంత చేదు మాకొద్దని పారిపోతున్నారా..? కాకరకాయ లాభాలు తెలిస్తే..









కూరగాయలన్నింటిలో కాకరకాయ అంటే చాలా మంది దూరం పెడుతుంటారు. అంత చేదు మాకొద్దు బాబోయ్ అంటూ పారిపోతుంటారు. కానీ, ఇందులోని చేదు ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలిస్తే మాత్రం ఇకపై తినకుండా ఉండలేరు. ఈ చేదు కూరగాయలో అనేక పోషకాలు నిండివున్నాయి. కాకరకాయలోని గుణాలు అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. చేదు కాకరకాయ తినటం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం...

షుగర్ కంట్రోల్ అవ్వాలనుకునే డయాబెటిస్ బాధితులకు కాకరకాయ వరం లాంటిది అంటున్నార ఆరోగ్య నిపుణులు. కాకరకాయలోని గుణాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాదు..కాకరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

కాకరకాయ కూరతో పాటుగా జ్యూస్‌లా కూడా తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దాంతో కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువ ఆహారం తీసుకోకుండా చేస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

కాకరకాయలో విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. అలాగే, కాకరకాయ జ్యూస్‌లోని విటమిన్ ఎ, సి వంటి యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. మొటిమలను తగ్గించడంలో చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

తరచూ కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల కాలేయాన్ని శుభ్రపరచడానికి, కాలేయ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలోని విష వ్యర్థాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది.

కాకరకాయలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది ముఖ్యంగా రొమ్ము, ప్రోస్టేట్ పెద్దప్రేగు కాన్సర్ల నివారణలో సహాయపడుతుంది. కాకరకాయలో విటమిన్ ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి కంటి సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది. ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. దంతాలను బలంగా ఉంచుతుంది.

### చాక్లెట్ తినడం వల్ల ఎన్ని లాభాలో తెలిస్తే..

## ఎగిరి గంతేస్తారు..!



అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు. చాక్లెట్ అంటే ఇష్టపడని వారుండరు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ చాక్లెట్ తినేందుకు ఇష్టపడతారు. ముఖ్యంగా అమ్మాయిలైతే చెవి కోసుకుంటారు. చాక్లెట్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఎన్నో బ్రాండ్స్ చాక్లెట్‌లు మార్కెట్లో అమ్ముతుంటారు. అయితే, చాక్లెట్ తినడం వల్ల నోటికి రుచి మాత్రమే కాదు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. మానసిక ఒత్తిడిని తగ్గించే అద్భుత గుణాలు చాక్లెట్‌లో ఉన్నాయని చెబుతున్నారు. మన మెదడులో సెరటోనిన్ హార్మోన్ స్థాయులను పెంచి ఆందోళనలను తగ్గిస్తుంది. మనసుకు ప్రశాంతాన్నిస్తుంది.

చాక్లెట్‌లో ‘ఎల్-ఆర్జినైన్’ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. చాక్లెట్‌లోని ఫ్లేవనాయిడ్స్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే చర్మానికి రక్తప్రసరణను మెరుగుపరిచి చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గర్భిణిగా ఉన్నప్పుడు రోజూ 30 గ్రాముల చాక్లెట్ తీసుకోవడం వల్ల పిండం ఆరోగ్యంగా ఎదుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గర్భిణులు చాక్లెట్ తినాలని నిపుణులు చెబుతున్నారు. అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు.

### వామ్మో.. సడెన్‌గా మందులు మానేస్తున్నారా..?

## ఎంత డేంజరో తెలుసా..



మారుతున్న జీవనశైలి కారణంగా, అధిక రక్తపోటు గురించి ఫిర్యాదులు ప్రజలలో సర్వసాధారణంగా మారుతున్నాయి. అటువంటి పరిస్థితిలో, వైద్యులు నిరంతరం మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తారు. కానీ చాలా సార్లు ప్రజలు వైద్యుడిని సంప్రదించకుండా మందులు తీసుకోవడం మానేస్తారు.. ఇది చాలా ప్రమాదకరమంటున్నారు వైద్యనిపుణులు.. ఒకప్పుడు వృద్ధాప్యంలో వచ్చే అధిక రక్తపోటు సమస్య ఇప్పుడు యువకులు, మధ్య వయస్కులలో కూడా కనిపిస్తోంది. అటువంటి పరిస్థితిలో, బిపిని నియంత్రణలో ఉంచడానికి వైద్యులు నిరంతరం మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఈ మందులను నిరంతరం తీసుకోవడం చాలా ముఖ్యం. కానీ చాలా సార్లు రోగులు వైద్యుడిని సంప్రదించకుండా మందులు తీసుకోవడం మానేస్తారు.. ఇది అనేక సమస్యలకు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో, గుండె, మెదడు, మూత్రపిండాలు, కళ్ళు తీవ్రంగా ప్రభావితమవుతాయి. దీని వల్ల ఎలాంటి నష్టం జరుగుతుంది.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. అధిక రక్తపోటు కారణంగా, రక్త నాళాలలో ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, మీరు అధిక రక్తపోటుకు మందు తీసుకోవడం ఆపివేస్తే, అది గుండె, మెదడు, మూత్రపిండాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.. నిరంతర అధిక రక్తపోటు కారణంగా అవి దెబ్బతింటాయి. ఇది జీవితాంతం సమస్యలకు కారణం కావచ్చు. అకస్మాత్తుగా మందులు ఆపివేసిన తర్వాత, రోగికి తలనొప్పి, తలతిరగడం, భయము, ఛాతీ నొప్పి, వేగవంతమైన హృదయ స్పందన, కాళ్ళలో వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చు.. ఇలాంటి పరిస్థితుల్లో పరిస్థితి మరింత దిగజారిపోయే అవకాశం ఉంది. రోగిని వెంటనే ఆసుపత్రిలో చేర్చాల్సి రావచ్చు..

### మెదడు రక్తస్రావం లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం

ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి మాట్లాడుతూ.. అధిక రక్తపోటు మందులను ఆపడం ద్వారా మెదడు రక్తస్రావం లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. కొన్నిసార్లు రోగి అకస్మాత్తుగా మూర్ఛపోవడం, శరీరంలోని ఏదో ఒక భాగంలో బలహీనత లేదా మాట్లాడటంలో ఇబ్బంది గురించి ఫిర్యాదు చేయడం ప్రారంభిస్తాడు. అధిక రక్తపోటు మందులను అకస్మాత్తుగా ఆపడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది.. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కిడ్నీ వైఫల్యం కూడా సంభవించవచ్చు. అకస్మాత్తుగా మందులను ఆపడం వల్ల రక్తపోటును నియంత్రించడం కష్టమవుతుంది.. మందుల ప్రభావం కూడా తగ్గుతుంది.


### ప్రజలు మందులను ఎందుకు మానేస్తారు..

చాలా సార్లు రోగులు తమ రక్తపోటు ఇప్పుడు సాధారణమైందని భావిస్తారని, కాబట్టి వారికి మందులు అవసరం లేదని సొంతంగా నిర్ణయం తీసుకుంటారని డాక్టర్ సుభాష్ వివరించారు. కొంతమంది మందుల దుష్ప్రభావాలకు భయపడి మందులు తీసుకోవడం మానేస్తారు. కొంతమంది మతిమరుపు లేదా నిర్లక్ష్యం కారణంగా అధిక బిపి మందులు తీసుకోవడం మానేస్తారు. కొన్ని సందర్భాల్లో, ప్రజలు ఇంటి లేదా ఇతర పద్ధతులపై ఆధారపడటం ద్వారా మందులు తీసుకోవడం మానేస్తారు. చాలా సార్లు ప్రజలు సోషల్ మీడియా లేదా వారి పరిచయస్తుల నుండి సమాచారాన్ని సేకరించడం ద్వారా మందులను ఆపాలని లేదా మోతాదును తగ్గించాలని నిర్ణయించుకుంటారని.. పేర్కొన్నారు.

### వైద్యుడిని సంప్రదించండి

అధిక రక్తపోటు ఉన్న రోగులు ఎప్పుడూ స్వయంగా మందులు తీసుకోవడం ఆపకూడదు. మందులు ఆపాలనే నిర్ణయం ఎల్లప్పుడూ వైద్యుడి సలహా మేరకే తీసుకోవాలి. మందుల దుష్ప్రభావాల గురించి వైద్యుడితో మాట్లాడండి. ఏదైనా ఔషధం దుష్ప్రభావాలను కలిగి ఉంటే, ఆ మందును తీసుకోవడం ఆపండి లేదా వైద్యుడి సలహా మేరకే మోతాదును తగ్గించండి. బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా చేయడం, ఆహారపు అలవాట్లను నియంత్రించడం వంటి మార్పులు ఉంటే, మందులను ఆపవచ్చు లేదా తగ్గించవచ్చు.. కానీ ఈ పనులు కూడా వైద్యుడి పర్యవేక్షణలో చేయాలి.. కావున.. సైలెంట్ కిల్లర్ హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) గురించి బాధపడుతుంటే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించండి..

## ఆకులతో ఆరోగ్యం!



ఆయుర్వేదంలో ‘నేరేడు’ది ప్రత్యేక స్థానం. దీని పండ్లు మాత్రమే కాదు.. ఆకులు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అనేక ఔషధ గుణాలతో నిండిన నేరేడు ఆకులు.. వివిధ వ్యాధులను నివారించడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. నేరేడు ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా మారుతాయి. వీటిలోని ఆయుర్వేద సమ్మేళనాలు.. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. నేరేడు ఆకుల కషాయం తాగితే.. విరేచనాలు ఇట్టే తగ్గిపోతాయి. కాలేయం పనితీరు కూడా మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలూ తగ్గిపోతాయి. నేరేడు ఆకుల్లో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలం. ఇవి రక్తంలో చక్కెర విడుదలను నియంత్రిస్తాయి. దాంతో, షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలా.. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుతాయి. భోజనానికి ముందు.. ఓ టీస్పూన్ నేరేడు ఆకుల రసాన్ని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. నేరేడు ఆకుల రసంలో కొద్దిగా ధనియాలు వేసి తాగితే.. జ్వరం తగ్గిపోతుంది.

# హోర్ముజ్ జలసంధి పూర్తిగా మూసివేసిన ఇరాన్

## చిక్కుకుపోయిన భారత నౌకలు.. ఎల్పీజీ ధరల ఆందోళన




అమెరికా - ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు ప్రస్తుతం హోర్ముజ్ జలసంధిని కేంద్ర బిందువుగా మార్చాయి. ప్రపంచ చమురు వాణిజ్యంలో దాదాపు ఐదో వంతు వాటా కలిగిన ఈ కీలక జలమార్గంపై పట్టు సాధించేందుకు ఇరుపక్షాలు ప్రయత్నిస్తుండటంతో.. అంతర్జాతీయ ఇంధన సరఫరా వ్యవస్థ తీవ్ర అనిశ్చితిలో పడింది. ముఖ్యంగా తన ముడి చమురు, ఎల్పిజి, ఎల్ఎన్జి అవసరాల కోసం మధ్యప్రాచ్యంపై అధికంగా ఆధారపడే భారత ఆర్థిక వ్యవస్థపై ఈ పరిణామాలు నేరుగా ప్రభావం చూపుతున్నాయి. ఇరాన్ గతంలో భారత నౌకల పట్ల కొంత సానుకూలత ప్రదర్శించినప్పటికీ.. అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తుండటంతో ఇరాన్ మళ్ళీ ఈ మార్గాన్ని మూసివేసింది. దీనివల్ల భారతీయ నౌకలు ఘర్షణల మధ్య చిక్కుకుపోయే పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలోనే 'దేశ్ గరిమ' అనే భారతీయ ట్యాంకర్ సురక్షితంగా జలసంధిని దాటినప్పటికీ.. 'సన్మార్ హెరాల్డ్', 'జగ్ అర్నవ్' వంటి నౌకలపై ఇరాన్ విప్లవాత్మక గార్డ్స్ కాల్పులు జరపడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రాణనష్టం జరగకపోయినా, భారతీయ నౌకలను లక్ష్యంగా చేసుకోవడం పట్ల భారత్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ రాయబారిని పిలిపించి తన ఆందోళనను వ్యక్తం చేయడమే కాకుండా, వాణిజ్య నౌకల భద్రత విషయంలో రాజీ లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. గతంలో అందించిన సహకారాన్ని గుర్తు చేస్తూ, త్వరితగతిన సురక్షిత రవాణాను పునరుద్ధరించాలని విక్రమ్ మిశ్రీ కోరారు. అయితే ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్, దాని పరిసర ప్రాంతాల్లో సుమారు 20కి పైగా భారతీయ నౌకలు అనుమతి కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇంధన, రసాయన ఎరువుల అవసరాల కోసం సుమారు 33 నౌకలను తరలించాల్సిన అవసరం ఉంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఎల్పిజి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో, ప్రభుత్వం గృహ అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వాణిజ్య సరఫరాలను 70 శాతానికి పరిమితం చేసింది. ముడి చమురు విషయంలో మాత్రం భారత్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. అమెరికా ఆంక్షల సడలింపును వినియోగించుకుంటూ రష్యా నుండి ముడి చమురు దిగుమతులను భారీగా పెంచింది. హోర్ముజ్ జలసంధిలో భారతీయ వాణిజ్య నౌకలపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కాల్పులు జరపడంతో భారత్ తన నౌకాయాన భద్రతపై అత్యంత అప్రమత్తమైంది. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ ఈ జలసంధి దిగ్బంధనాన్ని పటిష్టం చేస్తూ, ఏ నౌకనూ అనుమతించని కఠిన వైఖరిని అవలంబిస్తోంది. గతంలో భారత్‌కు మినహాయింపులు ఉన్నప్పటికీ, ఏప్రిల్ 18న 'జగ్ అర్నవ్', 'సన్మార్ హెరాల్డ్' నౌకలపై జరిగిన దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా, భారత ప్రభుత్వం మరియు నౌకాదళం కొత్త మార్గదర్శకాలను విడుదల చేశాయి. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు భారత నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటే ప్రయత్నం చేయవద్దని, ముఖ్యంగా వ్యూహాత్మకమైన లారక్ దీవి పరిసరాలకు వెళ్లకూడదని స్పష్టం చేసింది. నౌకాదళం నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చినప్పుడు మాత్రమే ప్రయాణించాలని సూచించింది. పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న భారత నౌకల భద్రతను పర్యవేక్షించడానికి నౌకాదళం తన చర్యలను ముమ్మరం చేసింది. ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన ఈ మార్గంలో ఇరాన్ తన సైనిక పట్టును పెంచడం వల్ల భారత ఇంధన దిగుమతులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా గమనిస్తూ నావికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జూన్ 2023 నాటి రికార్డు స్థాయికి చేరువలో రష్యా చమురు ప్రవాహం ఉన్నప్పటికీ, ఎల్పిజి, ఎల్ఎన్జి సరఫరాలు మాత్రం ఇంకా క్లిష్టంగానే ఉన్నాయి. వెనిజులా, పశ్చిమ ఆఫ్రికా నుండి దిగుమతులు కొనసాగుతున్నా, హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం కొనసాగితే రాబోయే రోజుల్లో ఇంధన సవాళ్లు మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పెట్రోల్ కొట్టించేటప్పుడు రూ. 110, రూ. 210 అని ఎందుకు అడుగుతారో తెలుసా




మనం పెట్రోల్ బంకుకు వెళ్ళినప్పుడు చాలా మంది వాహనదారులు రూ. 100 లేదా రూ. 500 అని కాకుండా.. రూ. 110, రూ. 210 లేదా రూ. 510 అని పెట్రోల్ కొట్టించడాన్ని గమనిస్తుంటాం. అసలు ఈ పద్ధతి వెనుక ఏమైనా శాస్త్రీయ కారణం ఉందా లేక ఇదొక అలవాటా సాధారణంగా ఇలాంటి వింతైన నంబర్లతో పెట్రోల్ కొట్టించడం వెనుక కొన్ని ఆసక్తికరమైన మానసిక కారణాలు , పాత నమ్మకాలు దాగి ఉన్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న పెట్రోల్ ధరలు దృష్ట్యా, ప్రతి రూపాయి విలువైనదే కాబట్టి జనం ఇలాంటి వ్యూహాలు అనుసరిస్తుంటారు. **1. మానసిక సంతృప్తి , సులభమైన లెక్క**మనుషులకు సహజంగానే కొన్ని అంకెలు అంటే ఇష్టం ఉంటుంది. రూ. 100 అనేది ఒక రౌండ్ ఫిగర్ అయినప్పటికీ, దానికంటే రూ. 110 లేదా రూ. 210 అనేది ఒక విధమైన మానసిక సమతుల్యతను ఇస్తుందని చాలా మంది భావిస్తారు. ఇది తమ బడ్జెట్‌కు లోబడి ఉన్నట్లుగా, ఖచ్చితమైన ఫిగర్‌గా వాళ్లకు అనిపిస్తుంది. సరళంగా చెప్పాలంటే, ఇలాంటి ఆడ్ నంబర్లు మెదడుకు ఎక్కువ స్పష్టతను ఇస్తాయి. **2. ట్యాంక్ ఫుల్ లేదా హాఫ్ ఫుల్ లెక్కలు**కొంతమంది తమ వాహనంలోని ట్యాంక్ సగం వరకు రావాలన్నా లేదా పూర్తిగా నిండాలన్నా ఇలాంటి చిల్లర అంకెలతో పెట్రోల్ పోయిస్తుంటారు. ఉదాహరణకు, రూ. 100 పోయిస్తే ట్యాంక్ సూది ఒక స్థాయికి వస్తే, మరో రూ. 10 కలిపి రూ. 110 కి పోయించడం వల్ల అది ఖచ్చితంగా సగం మార్కును చేరుకుంటుందనే నమ్మకం వాహనదారులలో ఉంటుంది. ఇది వారిని పదే పదే బంకుకు వెళ్లే అవసరం లేకుండా చేస్తుంది. **3. మోసాలకు చెక్ పెట్టే ప్రయత్నం**ఒకప్పుడు పెట్రోల్ బంకుల్లో రీడింగ్‌ను మానిప్యులేట్ (తారుమారు) చేస్తారనే ప్రచారం జోరుగా సాగేది. మిషన్లలో రూ. 100, రూ. 500 లేదా రూ. 1000 వంటి రౌండ్ ఫిగర్లకు ముందే చిప్స్ సెట్ చేసి తక్కువ పెట్రోల్ వచ్చేలా చేస్తారని ప్రజలు భయపడేవారు. అందుకే మిషన్ సాఫ్ట్‌వేర్‌ను కన్ఫ్యూజ్ చేయడానికి రూ. 110 లేదా రూ. 210 వంటి అంకెలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ మిషన్లు చాలా ఖచ్చితంగా పనిచేస్తున్నప్పటికీ, పాత అలవాటు ప్రకారం జనం ఇప్పటికీ ఆడ్ నంబర్లనే అడుగుతుంటారు. ఇలా అడగడం వల్ల బంక్ సిబ్బంది కూడా అలర్ట్ అవుతారని కస్టమర్ల నమ్మకం. పెరుగుతున్న పెట్రోల్ ధరలు సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్న ఈ రోజుల్లో, ఇలాంటి చిన్న చిన్న చిట్కాలు పాటిస్తూ వాహనదారులు ఒక రకమైన భద్రతా భావాన్ని పొందుతున్నారు. ఆధునిక కాలంలో పెట్రోల్ పంపులు చాలా పారదర్శకంగా ఉన్నప్పటికీ, కస్టమర్ మనస్తత్వం మాత్రం పాత పద్ధతులకే మొగ్గు చూపుతోంది. మీరు ఒకవేళ రాండ్ ఫిగర్లతో పెట్రోల్ కొట్టిస్తుంటే, ఒకసారి ఇలాంటి ఆడ్ నంబర్లను ప్రయత్నించి చూడండి. ఇందులో పెద్దగా లాభనష్టాలు లేకపోయినా, మీ మనసుకు మాత్రం మనం తక్కువ పెట్రోల్ పోయించుకోలేదు అనే ఒక చిన్న తృప్తి కలుగుతుంది. చివరగా, పెట్రోల్ నాణ్యత , పరిమాణం విషయంలో అనుమానం ఉంటే బంకుల్లో లభించే టెస్టింగ్ కిట్లను అడిగి తెలుసుకోవడం ఉత్తమం. కేవలం నంబర్లను మార్చడం వల్ల వచ్చే పెట్రోల్ పరిమాణంలో పెద్ద తేడా ఉండకపోవచ్చు కానీ, అది మీకు ఒక రకమైన మానసిక ప్రశాంతతను ఇస్తుంది. పెట్రోల్ బంకులకు వెళ్ళినప్పుడు జీరో రీడింగ్‌ను గమనించడం, బిల్లును సరిచూసుకోవడం వంటి ప్రాథమిక జాగ్రత్తలు పాటించడం ఎప్పుడూ మంచిది.

# చర్చలకు గుడ్ బై చెప్పిన ఇరాన్

## అమెరికాతో తాడోపేడో తేల్చుకుంటామని కీలక ప్రకటన కారణం ఏంటంటే..




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్టకు చేరుకున్నాయి. అమెరికా- ఇరాన్ దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు జరుగుతాయని ఒకవైపు ఆశలు చిగురిస్తున్న తరుణంలోనే, హోర్ముజ్ జలసంధిలో జరిగిన ఒక అనూహ్య ఘటన పరిస్థితిని ఒక్కసారిగా మార్చివేసింది. ఇరాన్ జెండాతో ప్రయాణిస్తున్న ఒక సరుకు రవాణా నౌకను అమెరికా దళాలు స్వాధీనం చేసుకోవడం అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటన జరిగిన కొద్ది గంటల ముందే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతినిధి బృందాన్ని చర్చల నిమిత్తం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు పంపుతున్నట్లు ప్రకటించారు. అయితే, నౌక స్వాధీనం తర్వాత ఇరాన్ తన వైఖరిని కఠినతరం చేసింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో అమెరికాతో కొత్త విడత చర్చలు జరిపే ప్రణాళికలేవీ తమ ప్రభుత్వానికి లేవని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో రెండో విడత చర్చలు జరుగుతున్నాయనే వార్తలను ప్రభుత్వ అధికారిక మీడియా సంస్థ ఐఆర్ఎన్ఏ పూర్తిగా కొట్టిపారేసింది. అటువంటి చర్చలు ఏవీ షెడ్యూల్ చేయబడలేదని, ఇది కేవలం ఒక బూటకమని స్పష్టం చేసింది. అమెరికా విధిస్తున్న దిగ్బంధనం మరియు దాడులు కొనసాగుతున్నంత కాలం చర్చల ప్రసక్తే లేదని ఇరాన్ తేల్చిచెప్పింది. ఈ ఉద్రిక్తతల వల్ల ఇప్పటివరకు జరిగిన ప్రాణనష్టంపై ఇరాన్ భీతి గొలిపే గణాంకాలను విడుదల చేసింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి కనీసం 3,375 మంది మరణించారని, అందులో 383 మంది చిన్నారులు కూడా ఉన్నారని ఇరాన్ లీగల్ మెడిసిన్ ఆర్గనైజేషన్ వెల్లడించింది. కేవలం ఇరాన్‌లోనే కాకుండా లెబనాన్‌లో 2,290 మందికి పైగా, ఇజ్రాయెల్‌లో 23 మంది, ఇతర గల్ఫ్ దేశాలలో డజనుకు పైగా మరణించారు. ఈ ఘర్షణల్లో 15 మంది ఇజ్రాయెల్ సైనికులు మరియు 13 మంది అమెరికన్ సైనికులు కూడా ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. వ్యూహాత్మకమైన హోర్ముజ్ జలసంధి ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో ఐదో వంతు వాటా కలిగిన ఈ జలమార్గంపై ఇరాన్ రాకపోకలను పరిమితం చేసింది. దీనికి ప్రతిచర్యగా అమెరికా ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని విధించింది. ఈ జలమార్గం కేవలం చమురుకే కాకుండా సహజ వాయువు, ఎరువులు, ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాలకు అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరాకు అత్యంత కీలకమైనది. ఈ దిగ్బంధనం వల్ల ప్రపంచ దేశాల సరఫరా గొలుసు దెబ్బతినడమే కాకుండా ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మరోవైపు, లెబనాన్‌లో ఇజ్రాయెల్‌తో పది రోజుల పాటు కొనసాగు తున్న తాత్కాలిక కాల్పుల విరమణ నేపథ్యంలో కొంత ఊరట కనిపిస్తోంది. యుద్ధంలో సర్వం కోల్పో యిన వేలాది మంది ప్రజలు తమ స్వగ్రామాలకు తిరిగి వస్తున్నారు. కానీ, ఇస్లామాబాద్‌లో జరగాల్సిన చర్చల విషయంలో నెలకొన్న అనిశ్చితి వల్ల ఈ శాంతి ఎంతకాలం ఉంటుందోనన్న ఆందోళన నెలకొంది. పాకిస్థాన్ ప్రభుత్వం ఈ చర్చల కోసం దాదాపు 20,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించి నగరాన్ని కోటలా మార్చినప్పటికీ, ఇరాన్ నిరాకరణతో ఆ ప్రయత్నాలు అగమ్యగోచరంగా మారాయి. అమెరికా తన "గరిష్ట ఒత్తిడి" వ్యూహాన్ని కొనసాగిస్తుంటే, ఇరాన్ తన సార్వభౌమాధికారం మరియు ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటామని హెచ్చరిస్తోంది. ఈ రెండు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభన పశ్చిమాసియాను ఒక భారీ యుద్ధం వైపు నెట్టే ప్రమాదం కనిపిస్తోంది. ప్రస్తుతానికి దౌత్య మార్గాలు మూసుకుపోవడంతో, అంతర్జాతీయ సమాజం ఈ సంక్షోభం ఎటు దారితీస్తుందోనని ఆందోళనతో గమనిస్తోంది.

# ది హోస్టెల్లర్ సంచలనం: 150 కోట్ల భారీ పెట్టుబడితో కొత్త రికార్డు




ప్రముఖ బ్యాక్‌ప్యాకర్ హోస్టల్ చైన్ 'ది హోస్టెల్లర్' తాజాగా సిరీస్ బి ఫండింగ్‌లో ఏకంగా 150 కోట్లు సమీకరించింది. భారతదేశంలోని ఏ బ్యాక్‌ప్యాకర్ చైన్‌కైనా దక్కిన అతిపెద్ద ఇన్‌స్టిట్యూషనల్ ఫండింగ్ ఇదే కావడం విశేషం. 11 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత, బడ్జెట్ ట్రావెల్ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు ఈ స్టార్టప్ సిద్ధమైంది. దేశవ్యాప్తంగా వేసవి సెలవుల రద్దీ మొదలవుతున్న తరుణంలో ఈ నిధులు అందడం సంస్థకు పెద్ద ప్లస్ పాయింట్. సిక్స్‌సెన్స్ వెంచర్స్‌తో పాటు ఇతర ప్రముఖ ఇన్వెస్టర్లు ఈ ఫండింగ్ రౌండ్‌లో పాల్గొన్నారు. భారతదేశంలో చిన్న తరహా హాస్పిటాలిటీ వెంచర్ల పట్ల ఇన్వెస్టర్ల దృక్పథం మారుతోందని ఈ పెట్టుబడి నిరూపిస్తోంది. కేవలం ఒక్క హాస్టల్‌తో మొదలైన ఈ ప్రయాణం, నేడు దేశవ్యాప్త బ్రాండ్‌గా ఎదిగింది. సొంతంగా ఎదిగిన స్టార్టప్‌లు కూడా మార్కెట్‌లో గణనీయమైన స్థాయికి చేరుకోగలవని ఈ విజయం చాటిచెబుతోంది. యువ పర్యాటకుల కోసం భారీగా విస్తరిస్తున్న 'ది హోస్టెల్లర్' ప్రస్తుతం ఈ బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా 60కి పైగా ప్రాపర్టీలు ఉండగా, అందులో 3,500 బెడ్స్ అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే వీటిని 150 ప్రాపర్టీలకు పెంచాలని సంస్థ ప్లాన్ చేస్తోంది. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా బెడ్ల సామర్థ్యాన్ని 10,000కు చేర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా జెన్-జీ పర్యాటకులను ఆకర్షించే పాపులర్ డెస్టినేషన్లపై ఈ సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. విస్తరణ విభాగంప్రస్తుత పరిస్థితి2026 లక్ష్యాలు మొత్తం బెడ్ల సామర్థ్యం3,500బెడ్స్10,000 బెడ్స్ప్రాపర్టీల సంఖ్య60 హాస్టళ్లు150 హాస్టళ్లువిస్తరణతో పాటు లాభదాయకతను కొనసాగించడంపై కంపెనీ ఫోకస్ పెట్టింది. ఈ నిధులను భారీగా కొత్త నియామకాలకు, బుకింగ్ టెక్నాలజీని మెరుగుపరచడానికి ఉపయోగించనున్నారు. సమ్మర్ రష్ దగ్గరపడుతుండటంతో, పర్యాటకులు నమ్మకమైన, తక్కువ ధరలో దొరికే బస కోసం చూస్తున్నారు. బడ్జెట్ ఫ్రెండ్లీ పర్యాటకులకు బెస్ట్ ఛాయిస్‌గా నిలవాలని 'ది హోస్టెల్లర్' పావులు కదుపుతోంది. **బడ్జెట్ ట్రావెల్ మార్కెట్‌లో దూసుకుపోతున్న స్టార్టప్**భారతదేశంలో యువత ట్రావెల్ కల్చర్ మారుతోంది. కేవలం ప్రయాణమే కాకుండా, కొత్త అనుభవాలను పంచుకోవడానికి వారు ఇష్టపడుతున్నారు. ఈ పెట్టుబడి ఆర్గనైజ్డ్ హాస్టల్ రంగం భవిష్యత్తుపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుతోంది. మార్కెట్ లీడర్‌గా ఎదిగిన 'ది హోస్టెల్లర్' ప్రయాణం ఎంతోమంది స్థానిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిస్తోంది. హాలిడే సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో వేలాది మంది అతిథులకు స్వాగతం పలికేందుకు ఈ సంస్థ సర్వం సిద్ధం చేసుకుంది.

# లక్ కాదు బ్రదర్.. కష్టం!

## 20 సార్లు ఫెయిల్ అయి గూగుల్‌లో జాబ్ కొట్టిన యువకుడు!




సాఫ్ట్‌వేర్ రంగంలో గూగుల్ లాంటి కంపెనీలో ఉద్యోగం సంపాదించడం అంటే అది ఒక అదృష్టమని చాలామంది భావిస్తారు. కానీ, ఆ అదృష్టం వెనుక ఎన్ని కన్నీళ్లు, ఎన్ని నిద్రలేని రాత్రులు, ఎన్ని అవమానాలు ఉంటాయో ఎవరూ గమనించరు. సరిగ్గా ఇదే విషయాన్ని నిరూపిస్తూ బెంగళూరుకు చెందిన ఒక టెక్ ప్రొఫెషనల్ తన సక్సెస్ జర్నీని సోషల్ మీడియాలో పంచుకోగా, అది ఇప్పుడు వైరల్ అవుతోంది. కేవలం ఒకటీ రెండు కాదు, ఏకంగా 20కి పైగా ప్రముఖ కంపెనీల నుంచి రిజెక్షన్ లెటర్లు అందుకున్నా కృంగిపోకుండా గూగుల్‌లో జాబ్ కొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు నమన్ కుమార్ గౌతమ్. నమన్ తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో తాను ఎదుర్కొన్న చేదు అనుభవాలను బయటపెట్టాడు. మైక్రోసాఫ్ట్ వీసా అడోబ్ , మీషో బుకింగ్.కామ్ వంటి దిగ్గజ సంస్థల నుంచి అతనికి నిరాశే ఎదురైంది. కొన్ని కంపెనీలు అతను "పొజిషన్ రిక్వైర్మెంట్స్‌కు సరిపోవడం లేదని" చెబితే, మరికొన్ని "యూరోపియన్ యూనియన్ నివాసితులకు మాత్రమే ఈ ఉద్యోగం" అని మొహం మీదే చెప్పేశాయి. ఇంకొన్ని కంపెనీలైతే ఆ వేకెన్సీలు అప్పటికే భర్తీ అయిపోయాయని సమాధానం ఇచ్చాయి. ఇలా ఒకదాని తర్వాత ఒకటి వరుసగా 20 కంపెనీలు తిరస్కరించడంతో ఒక దశలో అతను తీవ్ర నిరాశకు గురయ్యాడు. **లక్ వెనుక దాగున్న 'హజిల్'**నమన్ తన వీడియోలో తాను ఏడుస్తున్న ఒక చిన్న క్లిప్‌ను కూడా జోడించాడు. "గూగుల్‌లో పనిచేస్తున్నావా.. నువ్వు చాలా లక్కీ బ్రో!" అని అనేవారికి సమాధానంగా, "మీరు చూడని కష్టాన్నే అదృష్టం అని పిలుస్తారు" అని అతను చాలా గట్టిగా చెప్పాడు. టైర్-3 కాలేజీలో చదివిన తనకు గూగుల్ లాంటి చోట ఉద్యోగం రావడం వెనుక అంతులేని శ్రమ ఉందని తెలిపాడు. చివరకు ఆగస్టు 2025లో గూగుల్ నుంచి అంగీకార పత్రం అందడంతో అతని సుదీర్ఘ పోరాటం ఫలించింది. రిజెక్షన్ అనేది ప్రయాణంలో ఒక భాగం మాత్రమే అని, అది గమ్యం కాదని అతను యువతకు సందేశమిచ్చాడు. **బెంగళూరు ఐటీ వర్గాల్లో హాట్ టాపిక్**ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు నమన్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. "నీ రిజల్ట్ మాత్రమే అందరికీ కనిపిస్తుంది, కానీ ఆ నిద్రలేని రాత్రులు, ఒత్తిడి మాకు తెలుసు.. నీవు దీనికి అర్హుడివి" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా బెంగళూరు లాంటి ఐటీ హబ్‌లో పోటీ విపరీతంగా ఉన్నప్పుడు, ఇలాంటి ఇన్స్పిరేషన్ స్టోరీలు నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి. కేవలం డిగ్రీ లేదా కాలేజీ పేరు చూసి అవకాశాలు రాకపోయినా, పట్టుదలతో నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచంలోనే టాప్ కంపెనీల్లో స్థానం సంపాదించవచ్చని నమన్ నిరూపించాడు. నమన్ కథ మనకు ఒక ముఖ్యమైన పాఠాన్ని నేర్పుతుంది. కెరీర్ ఎదుగుదలలో ఫెయిల్యూర్స్ అనేవి సహజం. ప్రతి రిజెక్షన్ లెటర్ మనలో ఉన్న లోపాలను సరిదిద్దుకోవడానికి ఒక అవకాశం ఇస్తుంది. గూగుల్ వంటి సంస్థలు కేవలం అభ్యర్థి ప్రతిభను మాత్రమే కాదు, వారి పోరాట పటిమను కూడా గుర్తిస్తాయి. బెంగళూరులో ఐటీ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న వేల మంది యువతకు నమన్ ఇప్పుడు ఒక రోల్ మోడల్‌గా నిలిచాడు. రిజెక్షన్లను చూసి వెనకడుగు వేయకుండా, ఆ అనుభవాలనే మెట్లుగా మార్చుకుని శిఖరాన్ని చేరుకోవచ్చని ఈ యువ టెక్కీ ఉదంతం మనకు చెబుతోంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం అకడమిక్ నాలెడ్జ్ మాత్రమే సరిపోదు. మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా నిరంతరం అప్‌డేట్ అవుతూ ఉండాలి. నమన్ తన ఇంటర్వ్యూల సమయంలో తలెత్తిన లోపాలను గుర్తించి, వాటిపై కసరత్తు చేయడం వల్లే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలిగాడు. ఒక్కోసారి మనకు అత్యంత కావాలనుకున్నది దక్కకపోయినా, అంతకంటే మెరుగైనది మనకోసం ఎదురుచూస్తూ ఉండవచ్చు. కాబట్టి, ప్రయత్నాన్ని ఎప్పుడూ ఆపకూడదని, నిలకడగా ఉండటమే విజయానికి అసలైన రహస్యమని ఈ కథనం స్పష్టం చేస్తోంది.

# రాగి ధరలు భారీగా పెరగబోతున్నాయి



కొనుగోలుపై కీలక సూచన చేస్తున్న ప్రముఖ ఆర్థిక సంస్థలు ప్రస్తుత 2026 ఏప్రిల్ నెలలో అంతర్జాతీయ లోహాల మార్కెట్‌లో రాగి ధరలు అత్యంత ఆసక్తికరమైన మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా ఏప్రిల్ 20, సోమవారం నాటి ట్రేడింగ్‌ను గమనిస్తే, రాగి ధరలు కొంత మేర తగ్గుముఖం పట్టడం ఇన్వెస్టర్లను ఆలోచనలో పడేసింది. గత ఏడాది కాలంగా రాగి ధరలు విపరీతంగా పెరుగుతాయని మార్కెట్ పండితులు అంచనా వేసినప్పటికీ, ప్రస్తుతం నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా పశ్చిమాసియాలో అమెరికా - ఇరాన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన ఈ అంచనాలను తలకిందులు చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్ అయిన కామెక్స్‌లో రాగి ధర పౌండ్‌కు 6.0535 డాలర్ల వద్దకు చేరగా.. మన దేశీయ ఎంసిఎక్స్ మార్కెట్‌లో కిలోగ్రాముకు 1268.75 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. రాగి ధరల చరిత్రను ఒకసారి పరిశీలిస్తే.. 2026 జనవరి నెలలో ఇవి సరికొత్త శిఖరాలను తాకాయి. జనవరి 29న లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో టన్ను రాగి ధర దాదాపు 14,527 డాలర్లకు చేరుకోవడం ఒక రికార్డు. ఆ సమయంలో చిలీ, ఇండోనేషియా వంటి ప్రధాన ఉత్పత్తి దేశాల్లోని గనుల్లో కార్మిక సమస్యలు లేదా సాంకేతిక అంతరాయాల వల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ఒక్కసారిగా పెరగడంతో రాగికి డిమాండ్ ఊహించని రీతిలో పెరిగింది. అయితే ఫిబ్రవరి నెలాఖరు నుండి పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో, ఇన్వెస్టర్లు రాగి వంటి పారిశ్రామిక లోహాల కంటే బంగారం, వెండి వంటి సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపారు, ఇది రాగి ధరలపై ఒత్తిడిని పెంచింది. రాగి భవిష్యత్తుపై ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. గోల్డ్‌మన్ సాక్స్ వంటి సంస్థలు తమ ధరల అంచనాలను తగ్గించాయి. ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించడం వల్ల రాగి వినియోగం తగ్గుతుందని, అలాగే ఈ ఏడాది సరఫరా కూడా ఆశాజనకంగానే ఉంటుందని వారు భావిస్తున్నారు. దీనికి విరుద్ధంగా, జేపీ మోర్గాన్, సిటీ గ్రూప్ వంటి సంస్థలు మాత్రం రాగి కొరత రాబోయే రోజుల్లో తీవ్రమవుతుందని హెచ్చరిస్తున్నాయి. రాగి ధరలు భారీగా పెరగబోతున్నాయి.. ప్రపంచానికి షాకిచ్చిన కాపర్ దిగ్గజం కోచిల్కో.. పర్యావరణ హితమైన ఇంధన వనరుల వైపు ప్రపంచం మళ్లుతున్న తరుణంలో, సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్లు, పవర్ గ్రిడ్ల ఆధునీకరణకు జశీజూజూవతీ అత్యవసరమని, ఈ డిమాండ్‌ను తట్టుకునే స్థాయిలో ఉత్పత్తి పెరగడం లేదని వారు వాదిస్తున్నారు. ప్రస్తుతం అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు రాగి ధరలను పరోక్షంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్ రాగి ఉత్పత్తిలో పెద్ద దేశం కాకపోయినప్పటికీ, హోర్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల్లో అశాంతి నెలకొంటే అది అంతర్జాతీయ వాణిజ్య రవాణా ఖర్చులను పెంచుతుంది. ఇది చివరికి రాగి ధరలపై ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం ధరలు కొంత తగ్గినట్లు కనిపిస్తున్నా, దీర్ఘకాలికంగా చూస్తే రాగికి ఉన్న పారిశ్రామిక ప్రాధాన్యత దృష్ట్యా ధరలు మళ్లీ పుంజుకునే అవకాశం పుష్కలంగా ఉంది. పారిశ్రామిక రంగంలో రాగిని "డాక్టర్ కాపర్" అని పిలుస్తారు, ఎందుకంటే దీని ధరల గమనాన్ని బట్టి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చు. ప్రస్తుత తగ్గుదల తాత్కాలికమేనని, భౌగోళిక ఉద్రిక్తతలు సర్దుమణిగితే రాగి మళ్లీ రికార్డు స్థాయికి చేరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.




## దెయ్యాలు వర్సెస్ పిచ్చివాళ్లు.. ఇంట్రెస్టింగ్‌గా సేవ్ ది టైగర్స్ డైరెక్టర్

# ‘ఓం శాంతి డిస్కో శాంతి’ మోషన్ పోస్టర్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని డైరెక్టర్ మహి వి రాఘవ్. యాత్ర, ఆనందో బ్రహ్మ లాంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ డైరెక్టర్ సేవ్ ది టైగర్స్ సిరీస్‌తో మూవీ లవర్స్ ను ఫుల్ ఎంటర్‌టైన్ చేశాడు. తాజాగా హార్రర్ కామెడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మహి వి రాఘవ్ డైరెక్ట్ చేస్తున్న చిత్రం ఓం శాంతి డిస్కో శాంతి. క్యాప్షన్‌తో వస్తోంది. ఇప్పటివరకు దెయ్యాలు మనుషులను భయపెట్టాయి.. కానీ ఆ దెయ్యాలకే భయం పుట్టించే వాళ్లు ఎదురైతే..? అసలు భయం అంటే తెలియని పిచ్చివాళ్లు ఈ దెయ్యాల ముందుకొస్తే ఎలా ఉంటుంది. దెయ్యాలు వర్సెస్ పిచ్చివాళ్ల మధ్య జరిగే ఎలిమెంట్స్‌తో సాగే ఫన్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతున్నట్టు మోషన్ పోస్టర్‌తో హింట్ ఇచ్చేశాడు. త్రీ ఆటమ్ లీవ్స్ షో రన్నర్ బ్యానర్‌పై శివ మేక, సాహితి చింతల పూడి నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహి వి రాఘవ్ కథ, స్క్రీన్ ప్లే కూడా అందిస్తున్నాడు. కృష్ణకుమార్ సంగీతం సమకూరుస్తున్నాడు. రోహిణి, ముక్కు అవినాష్, షకలక శంకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీని సెప్టెంబర్‌లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇంతకీ దెయ్యాలు పిచ్చివాళ్లను భయపెట్టగలవా..? లేక పిచ్చివాళ్లే తిరగబడి దెయ్యాల్ని భయపెడతారా..? అనే సన్నివేశాలతో ఊహించని ట్విస్టులతో సాగనున్న సాగనున్నట్టు మేకర్స్ హింట్ ఇస్తున్నారు.

# పెద్ది’ కష్టం.. 5 నిమిషాల సీన్‌కు 3నెలల సమయం



రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ‘పెద్ది’.. దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. ఈ మూవీ కోసం పనిచేసిన ఫ్రేమ్ ఎక్స్ వీఎఫ్ఎక్స్ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఇంగ్లీష్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన మూవీ వీఎఫ్ఎక్స్ పనిగురించి మాట్లాడారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ మూవీని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీత స్వరకర్త. పెద్ది సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్‌కు సంబంధించి ఫ్రేమ్ ఎక్స్ అనే సంస్థ పనిచేస్తుంది. మూవీలోని కొన్ని సీన్స్ గురించి ఆ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు.పెద్ది సినిమాలోని 5 నిమిషాల రెజ్లింగ్ సీన్ వీఎఫ్ఎక్స్ కోసం చాలా ఎక్కువ సమయం పడిందని ఆయన అన్నారు. ఈ సీన్ పూర్తి చేసేందుకు సుమారు 3నెలల సమయం పడినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. వీఎఫ్ఎక్స్ పని ఫ్రేమ్ వారీగా ఉంటుందని, ఒక నిమిషానికి 1440 ఫ్రేమ్‌లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల, ప్రతి ఫ్రేమ్‌లో చేసిన మెరుగుదల పరిధిని బట్టి పని ఖర్చు మారుతుంది” అని ఆయన చెప్పారు. పెద్ది గురించి నిలేష్ ఇచ్చిన అప్‌డేట్ అభిమానులను ఖచ్చితంగా సంతోషపరుస్తుంది. ఎందుకంటే ఎలాంటి రాజీ లేకుండా ప్రేక్షకులకు సాధ్యమైనంత ఉత్తమమైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో చిత్ర బృందం విఎఫ్ఎక్స్ కోసం తగినంత సమయాన్ని కేటాయిస్తోంది. పెద్ది మూవీలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలలో కనిపించనున్నారు.

‘పెద్ది’ కష్టం.. 5 నిమిషాల సీన్‌కు 3నెలల సమయం




రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ‘పెద్ది’.. దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. ఈ మూవీ కోసం పనిచేసిన ఫ్రేమ్ ఎక్స్ వీఎఫ్ఎక్స్ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఇంగ్లీష్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన మూవీ వీఎఫ్ఎక్స్ పనిగురించి మాట్లాడారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ మూవీని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీత స్వరకర్త. పెద్ది సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్‌కు సంబంధించి ఫ్రేమ్ ఎక్స్ అనే సంస్థ పనిచేస్తుంది. మూవీలోని కొన్ని సీన్స్ గురించి ఆ సంస్థ అధినేత నిలేష్ పలు వ్యాఖ్యలు చేశారు.పెద్ది సినిమాలోని 5 నిమిషాల రెజ్లింగ్ సీన్ వీఎఫ్ఎక్స్ కోసం చాలా ఎక్కువ సమయం పడిందని ఆయన అన్నారు. ఈ సీన్ పూర్తి చేసేందుకు సుమారు 3నెలల సమయం పడినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. వీఎఫ్ఎక్స్ పని ఫ్రేమ్ వారీగా ఉంటుందని, ఒక నిమిషానికి 1440 ఫ్రేమ్‌లు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల, ప్రతి ఫ్రేమ్‌లో చేసిన మెరుగుదల పరిధిని బట్టి పని ఖర్చు మారుతుంది” అని ఆయన చెప్పారు. పెద్ది గురించి నిలేష్ ఇచ్చిన అప్‌డేట్ అభిమానులను ఖచ్చితంగా సంతోషపరుస్తుంది. ఎందుకంటే ఎలాంటి రాజీ లేకుండా ప్రేక్షకులకు సాధ్యమైనంత ఉత్తమమైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో చిత్ర బృందం విఎఫ్ఎక్స్ (ఎఫీశ) కోసం తగినంత సమయాన్ని కేటాయిస్తోంది. పెద్ది మూవీలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలలో కనిపించనున్నారు.

# యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ‘వాలా 2’ ట్రైలర్




రెండున్నర వారాల క్రితం మలయాళంలో రిలీజై సెన్సేషన్ సృష్టిస్తున్న సినిమా ‘వాలా 2’. స్కూల్ పిల్లల నేపథ్య కథతో కేవలం రూ.10 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. కట్ చేస్తే ఏకంగా రూ.200 కోట్ల కలెక్షన్స్ సాధించి ప్రతి ఒక్కరూ అవాక్కయ్యేలా చేస్తోంది. ఇప్పుడీ చిత్రాన్ని తెలుగులోనూ ఈ శుక్రవారం(ఏప్రిల్ 24) రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే హీరో నాని చేతుల మీదుగా తెలుగు ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తే నలుగురు స్టూడెంట్స్ జీవితాల్లో స్కూల్ లైఫ్ ఎలాంటి పాత్ర పోషించింది? చివరకు వాళ్లు ఏం తెలుసుకున్నారు? అనే విషయాల్ని కామెడీ, ఎమోషనల్‌గా చూపించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ‘సంక్రాంతికి చిరంజీవితో ‘మన శంకర వరప్రసాద్’ తీసిన సాహు గారపాటి.. ‘వాలా 2’ నిర్మాతల్లో ఒకరు కావడం విశేషం. మలయాళంలో సంచలనాలు ?క్రియేట్ చేసిన ఈ చిత్రం.. తెలుగులో ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి?

# ఆసక్తికరంగా ‘చిరంజీవి’ మూవీ గ్లింప్స్



తెలుగులో ప్రయోగాత్మక సినిమాలు అప్పుడప్పుడు వస్తుంటాయి. ఇప్పుడు కూడా ‘చిరంజీవి’ పేరుతో ఓ సినిమా తీశారు. ఇందులో డెక్స్ట్రోకార్డియా అనే వ్యాధి.. హీరోకు ఉంటుంది. అంటే ఎడమ వైపు ఉండాల్సిన గుండె.. కుడివైపు ఉంటుందనమాట. దీని వల్ల అప్పుడప్పుడు శరీరంలోని ఆక్సిజన్ లెవల్స్ హెచ్చుతగ్గులు అవుతుంటాయి. అలా జరిగినప్పుడల్లా బాడీ నీలం రంగులోకి మారిపోతుంటుంది. ఈ మేరకు తాజాగా గ్లింప్స్ రిలీజ్ చేశారు. అయితే హీరోకి ఆక్సిజన్ సరిపోక స్పృహ తప్పి పడిపోయినప్పుడు హీరోయిన్ ఇచ్చి ముద్దుపెట్టి ఆక్సిజన్ అందించడం మాత్రం కాస్త సినిమాటిక్‌గా అనిపించింది. చివరలో మళ్లీ హీరోకి కుడివైపు కాదు ఎడమవైపే గుండె ఉంది అన్నట్లు చిన్న సస్పెన్స్ పెట్టడం ఆసక్తికరంగా అనిపించింది. గ్లింప్స్ అయితే బాగానే ఉంది గానీ పూర్తి మూవీ ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి. హీరోహీరోయిన్, దర్శకుడు, నిర్మాత అందరూ కొత్తవాళ్లే కావడం విశేషం.

# మరోసారి తల్లి కాబోతున్న దీపిక.. ‘రాకా’ కోసం కీలక నిర్ణయం!



బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె రెండోసారి తల్లి కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ శుభవార్తని ఆదివారం అభిమానులతో పంచుకుంది దీపిక. దీంతో అందరూ రణ్‌వీర్, దీపిక దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. అదే సమయంలో ఆమె కొత్త సినిమాలపై రకరకాల పుకార్లను కూడా పుట్టించారు. దీపిక ఇక ఏ సినిమా షూటింగ్‌లో పాల్గొనదని.. పూర్తిగా రెస్ట్ తీసుకుంటుందనే వార్తలు వినిపించాయి. కానీ అందులో ఎలాంటి నిజం లేనట్లు తెలుస్తోంది. ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేసిన తర్వాతే ఆమె విశ్రాంతి తీసుకోనున్నారట.

**రాకా కోసం యాక్షన్**

దీపికా ఒప్పుకున్న సినిమా రాకా ఒక్కటి. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రమిది. సన్ పిక్చర్స్ ఏకంగా రూ.800 కోట్ల బడ్జెట్లో నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇంకా సగం కూడా పూర్తికాలేదు. ఇందులో దీపికా పదుకొనే కీలక పాత్ర పోషిస్తుంది. ఆమె పాత్రకు యాక్షన్ సీన్స్ కూడా ఉన్నట్లు సమాచారం. గర్భం దాల్చినప్పటికీ.. యాక్షన్ సీన్స్ చేయడానికి దీపికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఈ షూటింగ్ పూర్తి చేయాలని దీపిక నిర్ణయం తీసుకుందట. ఈ విషయం దర్శకుడు అట్లీకి కూడా చెప్పడంతో.. వీలైనంత తొందరగా దీపికకు సంబంధించిన సన్నివేశాల షూటింగ్‌ని పూర్తి చేయాలని ఆయన భావిస్తున్నాడట.

**‘కింగ్’కోసం కూడా..**

దీపికా ఒప్పుకున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ ‘కింగ్’. షారుఖ్ ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ కూడా ఇంకా పూర్తికాలేదు. ఇందులో కూడా దీపిక పదుకొణె పాత్రకు యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయట. వాటిని కూడా ఆమె ప్రెగ్నెంట్ గా ఉంటూనే పూర్తి చేయాల్సి ఉంది. తనవల్ల షూటింగ్‌కి అంతరాయం కావొద్దనే దీపికా ఈ నిర్ణయం తీసుకుందట. ‘పఠాన్’లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత షారుక్‌ఖాన్ - సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com